




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 29-4-2025 పేజీలు: 15



## అట్టహాసంగా మేయర్ పీలా

# ప్రమాణ స్వీకారం

- మేయర్‌గా కల నెరవేర్చుకున్న శ్రీనివాస్
- ప్రతిపాదించిన జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు
- పోటీ లేకపోవడంతో మేయర్‌గా ప్రకటించిన జేసీ
- వెంటనే ప్రమాణ స్వీకారం చేసిన పీలా
- ఎమ్మెల్యేలు, కూటమి నాయకుల శుభాకాంక్షల వెల్లువ
- జీవీఎంసీ వద్ద భారీగా బాణాసంచా కాల్చి సంబరాలు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

నగర నూతన మేయర్ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మూడో మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఏక్రగ్రీవంగా ఎన్నికయ్యారు. వెంటనే బాణా సంచా మోతలు.. పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య విశాఖ ప్రథమ పౌరుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్



సమావేశ మందిరంలో మేయర్ ఎన్నిక నిర్వహించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ వ్యవహరించారు. ఎన్నికకు అవసరమైన కోరం ఉండడంతో (తరువాయి 2వ పేజీలో)



# డీవీ సుబ్బారావు నాకు ఆదర్శం

- అవినీతికి నేను దూరం
- విశాఖను పర్యాటక నగరంగా తీర్చిదిద్దుతా!
- జీవీఎంసీ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటా!
- 'సూర్య దినపత్రిక' ప్రత్యేక ఇంటర్వ్యూలో మేయర్ పిలా శ్రీను వెల్లడి

(కె.వి.జి. శ్రీనివాస్, మేజర్ న్యూస్)

పార్టీపై గౌరవం, నాయకునిపై విశ్వాసం ఉంచితే ఆయా పార్టీలలో కింద స్థాయి నాయకులు కూడా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని పీలా కుటుంబం నిరూపించింది. పార్టీ కోసం అహరహం పనిచేసి, పదవులు రానప్పుడు కుంగిపోకుండా, మొక్కవోని ధైర్యంతో పోరాటాలు సాగించి, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు మన్ననలను అందుకుంది పీలా కుటుంబం. నిత్యం ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ వచ్చినా పీలా కుటుంబాన్ని రాజకీయ అరంగేట్రం చేయించింది ఎన్టీ రామారావు. ఒకప్పుడు ఆయన ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు 100 రూపాయలతో కూర్చిన దండను ఎన్టీఆర్ మెడలో వేయించారు పీలా శ్రీను తండ్రి. అప్పటినుంచి పార్టీని నమ్ముకుని, ప్రజల మన్ననలు అందుకుంటూ వచ్చారు. పీలా కుటుంబీకులు. పార్టీకి విధేయులుగా పనిచేసిన పీలా సోదరులను చంద్రబాబు గౌరవంగానే చూస్తూ వచ్చారు. తాజాగా పీలా శ్రీనివాసరావుకు మేయర్ పదవి ఇచ్చి గౌరవించారు. మేయర్ గా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన 'సూర్య దినపత్రిక'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**ప్రశ్న: మేయర్‌గా బాధ్యతలు తీసుకున్నారు.. ఎలా ఫీల్ అవుతున్నారు?**

**పీలా శ్రీను:** పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాను. పదవులు వచ్చినా రాకపోయినా చంద్రబాబునాయుడు ఆదేశాలకు కట్టుబడి పని చేశాను. నా కష్టాన్ని గుర్తించి చంద్రబాబు ఈ పదవి ఇచ్చారని భావిస్తున్నాను. . పార్టీ నాకు ఇచ్చిన ఈ గౌరవాన్ని ఎంతో ఆనందంగా స్వీకరిస్తున్నాను.

**ప్రశ్న: మేయర్‌గా మీరు మీ ప్రస్థానాన్ని ఎక్కడి నుంచి మొదలు పెట్టాలనుకుంటున్నారు?**

**పీలా:** మొట్టమొదట ఈ పదవి విలువ పెంచాలని భావిస్తున్నాను. పదవితో పాటు ప్రజారంజక పాలన కూడా అందించాలనుకుంటున్నాను. రెండు తెలుగు రాష్ట్రాల్లో (తరువాయి 2వ పేజీలో)



## రైళ్లలో కన్నా దారుణంగా కంపు కొడుతున్న డీఆర్ఎం ఆఫీస్ టాయిలెట్లు

- లంచాలు మరిగిన అధికారులు
- పని చేయించలేని కాంట్రాక్టర్లు
- రోజా పెనాల్టీ కట్టేస్తున్న కాంట్రాక్టర్
- అంతా భువనేశ్వర్ అధికారుల కనుసన్నల్లోనే
- తప్పించుకునేందుకే వాల్తేరు అధికారులు



(విశాఖపట్నం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్)

సుదీర్ఘ చరిత్ర కలిగిన వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) కార్యాలయంలోని పలు టాయిలెట్లు కంపు కొడుతున్నాయి. రైళ్లలో టాయిలెట్ల కన్నా డివిజనల్ స్థాయి అధికారులున్న కార్యాలయంలోనే నిర్వహణ ఇలా ఉంటే...సాధారణ ప్రయాణీకులు వెళ్లే టాయిలెట్లు ఎలా ఉంటాయో ఊహించుకుంటేనే ముక్కు మూసుకోవాలనిపిస్తోంది. ఈ టాయిలెట్లు ఇంతలా కంపు కొట్టడానికి కారణం అధికంగా వినియోగించడమేమోనని అనుమానించాల్సిన పని లేదు. మామూళ్ళ మత్తులో అధికారులుంటే...నాకేంటీ...ఎలాగైనా మావోడు చెబితే బిల్లు ఇచ్చేస్తారులే అనుకుంటున్న కాంట్రాక్టర్ తీరు ఈ భారీ కంపుకు కారణమవుతున్నాయి. (తరువాయి 2వ పేజీలో)

## డీసీసీబీ ఛైర్మన్‌గా కొన తాతారావు



**విశాఖపట్నం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** డీసీసీబీ ఛైర్మన్‌గా నగరానికి చెందిన జనసేన పీఏసీ సభ్యులు కోన తాతారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు జిల్లాల్లో బ్యాంకు ఛైర్మన్‌లను సోమ వారం ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగా విశాఖపట్నం నుంచి కోన తాతారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన 'మేజర్ న్యూస్ ప్రతినిధి'తో మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం కల్పించిన పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదవారికి అందుబాటులో ఉంటా: మేయర్ పీలా



(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి అభ్యర్థిగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మేయరుగా ఎంపిక చేసి తనకు కీలక బాధ్యతలను అప్పచెప్పారని నగర మేయర్ గా ఎన్నికైన పీలా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నగర మేయరుగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశం మందిరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మా తండ్రిగారైన పీల మహాలక్ష్మి నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పనిచేసేవారని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించిన మేయర్ బాధ్యతలను చిత్త శుద్ధితో నెరవేరుస్తానని, ముఖ్యంగా పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తానని, తక్కువ కాలంలో వచ్చిన ఈ పదవిని దాని విలువలను మరింత పెంచుతానని, ప్రతి ఇంటికి తాగునీరు సకాలం లో అందించేందుకు కృషి చేస్తానన్నారు. నగర అభివృద్ధి విషయం లో ఒక ప్రణాళిక ప్రకారం వెళ్తూ ప్రజల ఇబ్బందులను తెలుసుకుని వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని, పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ విషయం లో అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థకు మేయర్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ కు మరియు విశాఖపట్నం లోక్ సభ సభ్యులు, విశాఖ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కూటమి కార్పొరేటర్లకు కృతజ్ఞతలను తెలియజేశారు. తదుపరి పాత్రకేయుల సమావేశం అనంతరం నగర మేయరు పీలా శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామ క్రిష్ణం రాజు, మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ ను ప్రభుత్వ అతిధి గృహం లో మర్యాద పూర్వకం గా కలసి పుష్పగుచ్చాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు.

## మేయర్ పీలాను అభినందించిన వీఎంఆర్డీఏ చైర్మన్



(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖ మహానగర పాలక సంస్థ మేయర్‌గా పదవి బాధ్యతలను చేపట్టిన పీలా శ్రీనివాసరావుని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, అభినందించారు. అనంతరం వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ గారు మాట్లాడుతూ వీఎంఆర్డీఏ సహకారం మరియు సమన్వయంతో విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# అట్టహాసంగా మేయర్ పీలా ప్రమాణ స్వీకారం





ఎన్నిక నిర్వహిస్తున్నట్లు జేసీ ప్రకటించారు. టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ పేరును జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ప్రతిపాధించారు. మేయర్ రేసులో మరో పేరు ప్రతిపాదన రాకపోవడంతో పీలా శ్రీనివాస్ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ ప్రకటించి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.

### బీసీ జనరల్ కోటాలో..

బీసీ జనరల్ కోటాలో పీలా శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి కూడా మేయర్‌గా అదే కోటాలో గొలగాని హరివెంకటకుమారి నాలుగేళ్ల పాటు కొనసాగారు. ఇటీవల నిర్వహించిన అవిశ్వాసంలో వైసీపీ బలనిరూపణలో ఓటమి చెందడంతో టీడీపీకి మేయర్ పీఠం దక్కిన విషయం తెలిసిందే. ముందు అనుకున్నట్లుగానే మేయర్‌గా పీలా శ్రీనివాస్‌కు టీడీపీ అధిష్టానం అవకాశం కల్పించింది. దీంతో ఆయన విశాఖ ఏడో మేయర్‌గా, జీవీఎంసీగా అయ్యాక మూడో మేయర్‌గా ఎన్నికయ్యారు.

### వెంటనే ప్రమాణ స్వీకారం

జాయింట్ కలెక్టర్ ప్రకటించిన వెంటనే పీలా శ్రీనివాస్ ప్రమాణ స్వీకరం చేస్తానని చెప్పారు. దీంతో పీలాతో జీవీఎంసీ సెక్రటరీ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన ముందుగా అంబేద్కర్, గాంధీజీ చిత్ర పటాలకు నివాళులు అర్పించారు. తరువాత పండితుల మంత్రాల మధ్య మేయర్‌గా సీటులో కూర్చొని బాధ్యతలు స్వీకరించారు. పీలా శ్రీనివాస్‌కు ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, అధికారులు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులతో జీవీఎంసీ కోలాహలంగా మారిపోయింది. జీవీఎంసీ బయట భారీగా బాణా సంచా మోత మోగింది. అనంతరం జీవీఎంసీ బయటకు వచ్చి విజయ రథాన్ని ఎక్కారు. అక్కడ భారీగా క్రేన్ సాయంతో పీలా మెడలో గజ మాల వేశారు. కూటమి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఎంపీ శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మినహా మిగిలిన ఎమ్మెల్యేలు అందరూ హాజరయ్యారు.

### పీలా ఎన్నిక పట్ల ఇంచార్జ్ మంత్రి హర్షం

విశాఖ మేయర్‌గా కూటమి అభ్యర్థి పీలా శ్రీనివాసరావు ఎన్నిక పట్ల విశాఖ ఇంచార్జ్ మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ మార్పునకు దోహదపడిన కార్పొరేటర్లను అభినందించారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం విశాఖ అభివృద్ధికి కృషి చేస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మెట్రో, దిగ్గజ ఐటీ కంపెనీలు తీసుకువచ్చి విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామన్నారు.

# డీవీ సుబ్బారావు నాకు ఆదర్శం

ఉన్న కార్పొరేషన్లకు విశాఖ కార్పొరేషన్ను ఆదర్శంగా నిలపాలని భావిస్తున్నాను.

**ప్రశ్న: విశాఖ ప్రజలకు గుర్తుండేలా మీరేం చేయాలనుకుంటున్నారు?**

**పీలా:** విశాఖ దశ ,దిశ మార్చాలి. ఏళ్ల తరబడి అపరిస్కృతంగా ఉన్న సమస్యలు ఎన్నో ఉన్నాయి. . వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాను. ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థను, నీటి సరఫరా, పారిశుధ్యం, లైటింగ్ విభాగాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మిగిలిన విభాగాలలో వెలుగు చూస్తున్న వివిధ అంశాలపై కూడా విచారణ జరిపిస్తాను. ఈ విషయంలో మంత్రులు జోక్యం చేసుకున్నా సహించను.

**ప్రశ్న: జీవీఎంసీలో అవినీతి మిన్నటిందన్న ఆరోపణలు ఉన్నాయి? దీనిని ఏ విధంగా నిర్మూలించగలరు?**

**పీలా:** నాటి మేయర్ డివి సుబ్బారావు అవినీతి రహిత పాలనను అందించారు. నేను కూడా ఆయననే ఆదర్శంగా తీసుకుంటున్నాను. ఆయన అడుగుజాడల్లో నడిచి అవినీతి నిర్మూలనకు, విశాఖ అభివృద్ధికి నాంది పలకాలని భావిస్తున్నాను. జీవీఎంసీ డబ్బులతో నేను కాఫీ, టీ కూడా తాగను వాటికి నా సొంత డబ్బుల్ని వినియోగించాలని అనుకుంటున్నాను. అవినీతికి దూరంగా అధికారులు ఉండాలని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**ప్రశ్న: మీ హయాంలో గుర్తుండిపోయే అభివృద్ధి పనులు ఏం చేయాలనుకుంటున్నారు?**

**పీలా:** విశాఖను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతోపాటు విశాఖలోని మురుగునీరు సముద్రంలో కలుస్తుంది. దీనివలన సముద్ర జలాలు విషపూరితమవుతున్నాయి. ఈ మురుగునీరు సముద్రంలోకి నేరుగా రాకుండా, ఫిల్టర్ చేసి ఆ నీటిని సముద్రంలోకి వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తా.

**ప్రశ్న: జీవీఎంసీ ఆదాయాన్ని ఎలా పెంపొందించాలని చూస్తున్నారు?**

**పీలా:** ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వివిధ పద్దుల కింద ఎక్కువ మొత్తంలో ఆదాయం రావలసి ఉంది. దీనిని రాబట్టేందుకు జీవీఎంసీ అధికారులు పెద్దగా చొరవ చూపలేదని తెలుస్తోంది. వెంటనే ఈ విషయమై ఆయా ప్రభుత్వ రంగ సంస్థలతో, అధికారులతో సమావేశమై ఆ మొత్తాన్ని రాబట్టాలని చూస్తున్నాను. ఇది సాకారం అయితే జీవీఎంసీ ఆర్థిక పరిస్థితి పూర్తిస్థాయిలో మెరుగుపడుతుంది.

# కంపు కొడుతున్న డీఆర్ఎం ఆఫీస్ టాయిలెట్లు

ఇంతకీ వాల్తేరులోని టాయిలెట్ల అసలు గుట్టు ఎవరికీ తెలీదు...అక్కడ ఎవరు శుభ్రం చేయాలో కూడా నరుడన్న వాడికే తెలీదంటే పరిస్థితి అంచనా వేయొచ్చు. విశాఖ మహా నగరంలోని దొండపర్తిలో వాల్తేరు డీఆర్ఎం కార్యాలయం ఉంది. ఈ కార్యాలయానికి నిత్యం వేలాది మంది ఉద్యోగులు...డివిజన్‌లోని ఉద్యోగులంతా ఏదో పని మీద ఇక్కడికి వస్తుంటారు. రైల్వేలోని డివిజనల్ స్థాయి అధికారులతో పాటు వందలాది మంది టెక్నికల్, నాన్ టెక్నికల్ ఉద్యోగులు పని చేస్తుంటారు. వీరందరి కోసం అన్ని విభాగాల్లోనూ కలపి దాదాపు 80 టాయిలెట్లు వరకూ ఉంటాయి. వీటన్నింటినీ శుభ్రం చేసేందుకు 2024 అక్టోబర్ మాసంలో అనే ఓ కాంట్రాక్టర్‌కు పని అప్పగించారు. దాదాపు రూ. 2.99 కోట్ల కాంట్రాక్టు పనిని మూడేళ్ల కాలానికి భువనేశ్వర్‌లోని ఉన్నతాధికారి అప్పగించారు. టెండర్ దక్కించుకున్న నాటి నుంచీ ఆ కాంట్రాక్టర్ చేయాల్సిన పనిని పక్కన పెట్టేసి ఉద్యోగాలిచ్చే అధికారిగా రైల్వేలో చెలామణి అవుతున్నాడు. మొత్తం డీఆర్ఎం కార్యాలయంలోని అన్ని టాయిలెట్లతో పాటు గార్డెనింగ్ పనిని కూడ సదరు కాంట్రాక్టు వర్కర్లే చేయాలి. కానీ నిబంధనల ప్రకారం నియమించుకోవాల్సిన ఉద్యోగులను తీసుకోకుండా తక్కువ మంది ఉద్యోగులను నియమించుకుని చాలీచాలని జీతాలిస్తూ అన్ని పనులూ ఆ కొద్ది మంది చేత పని చేయిస్తున్నారు. దీంతో కొందరు ఉన్నతాధికారుల టాయిలెట్లు మినహా సాధారణ ఉద్యోగులు పని చేసే కార్యాలయాల వద్ద టాయిలెట్లకు వెళ్లాలంటేనే ఉద్యోగులు వణికిపోతున్నారు. దాదాపు ఏడాదికి రూ. కోటి వరకూ ఈ కార్యాలయ క్లీనింగ్ కోసం రైల్వే ఖర్చు చేస్తుంటే...ఆ మొత్తాన్ని కాంట్రాక్టర్...మరి కొందరు ఉన్నతాధికారులు కలసి నేరుగా జేబులోకి వేసుకుంటూ...అసలు క్లీనింగ్ వర్కర్లనే నియమించుకోకుండా అరకొరగా పని చేసేస్తున్నారంటే ఆ కాంట్రాక్టర్ ఎంత బరి తెగించాడో అర్థం చేసుకోవచ్చు. రైల్వేలోని ఉన్నతాధికారుల అండ లేకుండా ఇలాంటి కాంట్రాక్టర్‌లు బరి తెగించలేరని స్థానిక ఉద్యోగులే అంటున్నారు.

### పెనాల్టీ కట్టేస్తూ...!

టాయిలెట్ల నిర్వహణ ఎలా ఉందంటూ రైల్వేలోని మరో అధికారుల కమిటీ నివేదిక రూపొందిస్తుంది. ఆ నివేదిక ఆధారంగానే బిల్లులు చెల్లింపు...ఇతరత్రా వ్యవహారాలు నడుస్తాయి. అయితే ఎలాగూ కాంట్రాక్టర్ పని తీరు బాగోదు అని నివేదిక వస్తాదని గ్రహించిన సదరు కాంట్రాక్టర్ ముందుగానే ప్రతీ రోజూ రైల్వేకి పెనాల్టీగా రూ. 1400 చెల్లిస్తున్నాడు. ఇలా చేయడం వల్ల రైల్వే తీసుకునే చర్యల నుంచి తప్పించుకునేందుకేనని అంతా అంటున్నారు. ఇదంతా పక్కా ప్రణాళికతో కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని బాహాటంగానే ఉద్యోగులు అనుకుంటున్నారు.




# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు పోటెత్తిన జనం

### పి.జి ఆర్.ఎస్.లో వచ్చిన అర్జీలు 257
### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



నర్సీపట్నం, ఏప్రిల్ 28 మేజర్ న్యూస్: నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యా లయంలో ప్రతి సోమవారం నిర్వహించె ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు హాజరు కావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. సోమవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ వి.వి. రమణ ప్రజల నుండి అర్జీలు 257 రాగ అందులో రెవెన్యూ కు సంబంధించి 122.. జీవీఎంసీ 57. పోలీస్ 11. అదర్స్ 62 అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం డివిజన్ / మండల స్థాయి అధికారులతో పెండింగు అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. పిజిఆంఎస్ కార్యక్రమానికి డివిజన్ / మండల స్థాయి అధికారులు మాత్రమే హాజరుకావాలని, దిగువస్థాయి సిబ్బందిని పంపించకూడదని ఆదేశించారు. డివిజన్ /మండల స్థాయిలో చిన్న చిన్న సమస్యలకు అక్కడే పరిస్కారం చూపిస్తే అర్జీదారులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయనికి వచ్చే అవకాశం ఉండదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అందజేసిన అర్జీల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధంఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారి అర్జీల స్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. అర్జీలు తీసుకొని వచ్చిన ప్రజలు ఎండ తీవ్రతకు అల్లాడిపోయారు. ఇరుకు ప్రదేశంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముసలివారు పెద్దలు వృద్ధులు బాధలు వర్ణనాతీతం పెద్ద క్యూ లైన్ లలో ఎండలో నిలబడి ఉండడంతో ఇబ్బందులు పడ్డారు.. కలెక్టర్ నర్సీపట్నం రావడంతో అర్జీదారులు డివిజన్ స్థాయిలో ప్రజలు ఉత్సాహంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అదికారి ఎస్.ఎన్.మూర్తి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వీర జ్యోతి, ఎంపీడీఓ ఉషశ్రీ, తహాసీల్దార్ రామారావు, మునిసిపల్ కమిషనర్ సురేంద్ర, అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంక్ రామారావు పేట
# కొత్త భవనంలోకి మార్పు



నర్సీపట్నం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్: నర్సీ పట్నం గత ఎన్నో సంవత్సరాలుగా శ్రీ వెంకటాద్రి లాడ్జిలో ఉన్న జిల్లాకేంద్ర సహకార బ్యాంకు లి: నర్సీపట్నం బ్రాంచీని ప్రస్తుత బ్రాంచి భవనము నుండి నర్సీపట్నం నందు గల రామారావు పేట శ్రీ సంపత్ వినాయక గుడి ప్రక్కన గల నర్సీపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం డోర్ నెం.9-34-50 రు గల కొత్త భవనములోనికి సోమవారం న మార్పు చేయబడినది. కావున బ్యాంకు ఖాతాదారులందరు ఈ విషయమును గమనించి ఎప్పటివలే తమ వ్యాపార లావాదేవీలను జరిపి, బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాము. యీ కార్యక్రమములో బ్యాంకు డి.జి.యం యం.శ్రీనివాసరావు, బ్రాంచి మేనేజరు సత్యనారాయణ, ఫీల్డు ఆఫీసర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 10 నెలల కాలంలో మాకవరపాలెం మండలానికి రూ.10 కోట్ల 70లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు



నర్సీపట్నం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ : 10 నెలల కాలంలో మాకవరపాలెం మండలానికి రూ.10 కోట్ల 70లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులు మాకవరపాలెం మండలం భీమ బోయిన పాలెం రూ.168.02 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతుల భవనాల కోసం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు భీమ బోయిన పాలెం కేజీవీబీ కళాశాల లో సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, ఏడాది కాలంలో నియోజకవర్గంలో రూ. 97 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాదికి రూ.100 కోట్ల చొప్పున నిధులు లభిస్తే, నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో అనుమతులు లేకుండానే మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారని, అయితే ఆ కాలేజీని అలా వదిలిపెట్టకుండా కార్పొరేట్ సంస్థలతో చర్చించి పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని అన్నారు. నర్సీపట్నంలో డిగ్రీ కాలేజ్ మొదలుకొని ఇంజనీరింగ్ కాలేజ్ వరకు అన్ని తెలుగుదేశం పార్టీ హయాంలోనే వచ్చాయని అన్నారు. విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పీకర్ అయ్యన్న అన్నారు. ఇదే కళాశాలలో చదువుకున్న ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరంలో మంచి మార్కులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థినిలను అభినందించారు.10 నెలల కాలంలో మాకవరపాలెం మండలానికి రూ.10 కోట్ల 70లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులు 30పంచాయతీ లో చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక స్మశాన వాటిక నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. భీమ బోయిన పాలెం పంచాయతీలో సీసీ రోడ్లు మరియు అభివృద్ధి పనులకు కోటి 5 లక్షల రూపాయలతో పూర్తి చేసినట్లు తెలిపారు. మాకవరపాలెం మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా 113 వర్కులకు గాను సుమారు 10 కోట్ల 70లక్షల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కస్తూరిబా పాఠశాల వద్ద నుండి విశాఖపట్నం ప్రధాన రహదారి వరకు వీధిలైట్లు ఏర్పాటుకు తోడ్పడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ బస్ స్టాప్, సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆర్ వై పాత్రుడు, జనసేన కన్వీనర్, వెలమ కోఆపరేటివ్ డైరెక్టర్ సూర్యచంద్ర, గ్రామ సర్పంచ్ రుత్తల నందకిషోర్, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు, మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష. అధికారులు, కేజీబీవీ ఉపాధ్యాయులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం



. నర్సీపట్నం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్: శాఖా గ్రంధాలయం, నర్సీపట్నం నందు ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరమునకు నర్సీపట్నం మండల విద్యాశాఖధికారి సిహెచ్ తలుపులు రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు.పిల్లలతో కొంతసేపు ముచ్చటించారు ఒకరు మరో ఇద్దరిని తీసుకురావాలని, సమ్మర్ క్యాంపు వినియోగించుకోవాలని కోరారు.బుక్స్ చదివి కొత్త విషయాలు తెలుసుకోవాలని వేసవిలో అట పాటలతో పాటు గ్రంధాలయ పఠనము ముఖ్యమని అవగాహన పరిచారు.అతనితోపాటు ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్,, జి. సుబ్బారావు పిల్లలను ఉద్దేశించి సమ్మర్ క్యాంపు ఉపయోగాలు, వివరించారు.గ్రంధాలయధికారిణి పి. దమయంతి సమ్మర్ క్యాంపు ఎన్నిరోజులు ఉంటుందో అన్ని విషయాలు వివరించారు. ఎంఈఓ మే 1 నుండి డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్స్ని సమ్మర్ క్యాంపు కి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాద్యాయుడు పి. ప్రభాకర్ పాల్గొన్నారు.

# మా గ్రామాలకు మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించండి మహాప్రభో



నర్సీపట్నం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్, నర్సీపట్నంలో గిరిజనులు వినూత్న ర్యాలీ నిర్వహించి కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు వినతిపత్రం అందజేశారు. గిరిజన గ్రామాలకు రోడ్లు, త్రాగునీరు, పాఠశాలల సౌకర్యాలు కల్పించాలని, తమ భూములకు రక్షణ కల్పించాలంటూ సోమవారం నర్సీపట్నం డివిజన్లోని 15 గ్రామాలకు చెందిన ఆది వాసీలు అబిద్ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు డోలి మోతలతో విన్నూత్న ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పలువురు చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. అనంతరం నర్సీపట్నంలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు మాట్లాడుతూ, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్లోని ఆదివాసీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గొలుగొండ మండలం డొంకాడ గ్రామానికి రోడ్డు నిర్మాణం శంకుస్థాపన చేయాలని, తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. 2023లో కరక రోడ్డు నుండి డొంకాడ గ్రామ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.1 కోటి 60 లక్షలు మంజూరు చేశారని కానీ నేటి వరకు పనులు ప్రారంభించలేదని విమర్శించారు. గ్రామంలోని 14 మంది చిన్నారులు విద్యాభ్యాసం కోసం 6 కిలోమీటర్లు కాలినడకన కొండ దారిలో వెళుతున్నారని, తక్షణమే డొంకాడలో స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. రోలుగుంట మండలంలోని నీలు బంద, పన సలపాడు, కౌగుంట గిరిజన గ్రామా లలోని గిరిజన భూములకు రక్షణ కల్పించాలని కోరారు. 2022 లో లోసింగి గ్రామంలోని 50 మంది పి వి టి జీ గిరిజనులకు జగనన్న కాలనీ లేఅవుట్ మంజూరు చేశారని, రోడ్డు సౌకర్యం లేకపో వ డం వల్ల పిల్ల నిర్మాణం చేపట్ట లేకపోయారన్నారు. ఇప్పుడు రోడ్డు సౌకర్యం ఏర్పడిందని, పెద్దగరువు, పిత్రి గడ్డ, లోసింగి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని, హౌసింగ్ అధికారులు సలహాలు సూచనలు ఇచ్చేలా వారిని ఆదేశించాలన్నారు. కొవ్వకుంట, పనసలపాడు గ్రామా ల్లో గిరిజనేతరులకు ఇచ్చిన పట్టాలు తక్షణమే రద్దు చేయాలని, ఆ భూములపై జాయింట్ కలెక్టర్ సమగ్రమైన దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. అంతేకాక గిరిజనుల సాం ప్రదాయ బద్దంగా వస్తున్న జీలు గుకల్లు సేకరించి అమ్ముతుంటే కేసులు పెడుతున్నారని, గిరిజన గ్రామాల్లో జీలుగు కల్లు సేవనం సాంప్రదాయమని, దీనిపై సంబం ధిత అధికారులకుఈ కార్యక్ర మంలో ఆదివాసీ నాయకులు గెమ్మె ల వాసు, కొండతాంబిల సత్తి బాబు, కొండతాంబిల వెంకటరావు , పెద్ద సంఖ్యలో ఆదివాసి మహిళలు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం



**బాడంగి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు బాడంగి గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ తరగతులు నేటి నుండి 40 రోజులు పాటు (జూన్ 6 వరకు) జరుగనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్, పిండ్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాడంగి సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ పెద్దింటి రామారావు హాజరై, విద్యార్థులు గ్రంథాలయ సదుపాయాలను వినియోగించుకోవాలని వారు సూచించారు. శిక్షణా తరగతులలో స్పోక్ ఇంగ్లీష్, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్, మ్యాథ్స్ ట్రిక్స్, తెలుగు పద్యాలు, పేపర్ క్రాఫ్ట్స్, కంప్యూటర్ బేసిక్స్ వంటి అంశాలపై శిక్షణా అందించనున్నట్లు వారు తెలిపారు కావున తల్లిదండ్రులు పిల్లలను గ్రంథాలయానికి ప్రోత్సహించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే బేబీనాయనని కలిసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల అసోసియేషన్ సభ్యులు



**బొబ్బిలి, ఏప్రిల్ 28: మేజర్ న్యూస్:** వైద్య ఆరోగ్య శాఖ ఎన్ హెచ్ ఎం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా ప్రజారోగ్య వ్యవస్థలో నాణ్యమైన సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బేబినాయనను కోరారు.ఈ మేరకు సోమవారం దర్బారు హాలులో ఎమ్మెల్యే బేబినాయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి గ్రామీణ ప్రాంతాల్లోని ఉప కేంద్రాలలో బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని, ఆ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య సంరక్షణ భాద్యతలు నిర్వహిస్తూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో ప్రజారోగ్య వ్యవస్థను బలపరుస్తూ ఆరోగ్యఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న వారికి గత 6 సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి జీతాల విషయంలో కూడా తీవ్ర నిరాశలో ఉన్నారని వారి జీతభత్యాలు సకాలంలో చెల్లించడం లేదని, ఇలా మొదలగు సమస్యలను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే బేబీనాయన సానుకూలంగా స్పందించి, సంబంధిత మంత్రి తో మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

## అధికార ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న సముద్రపు, రేగాన



**నెల్లిమర్ల, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధుల రాష్ట్రస్థాయి సమావేశంలో నెల్లిమర్ల నగర పంచాయతీ, మండలానికి చెందిన నాయకులు పాల్గొన్నారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్, ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సముద్రపు రామారావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాస రావు సమావేశంలో పాల్గొని, జిల్లాలో పార్టీ పరిస్థితిని అధిష్టానానికి వివరించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. అలాగే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ తాము నిర్వహించిన పత్రికా సమావేశాలు, కార్యక్రమాల గురించి అధిష్టానానికి రామారావు, శ్రీనివాసరావు వివరించారు. తమ పని తీరును అధిష్టానం ప్రశంసించినట్లు వారు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన విశ్వహిందూ నూతన కమిటీ



**పూసపాటిరేగ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ :** జిల్లాకు చెందిన విశ్వహిందూ పరిషత్ మందిర నూతన కార్యవర్గం జిల్లా పురోహిత్ ప్రముక్ వాడ్రేపు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లోకం మాధవిని భోగాపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం కలిసి తెలుగు సంవత్సరాది డైరీలు, క్యాలెండర్లను అందజేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నిలపాలను కోరుతూ అర్చక పురోహితులు వేదమంత్రోచరణలతో ఆశీర్వదించారు. నెల్లిమర్ల సరస్వతి శిశు మందిర్ పక్కన ఉన్న గాంధీనగర్ కాలనీకి రహదారితో పాటు కాలులను ప్రధాన రహదారికే అనుసంధానించే విధంగా చర్యలు చేపట్టాలంటే ఈ సందర్భంగా అర్చక పురోహితులు ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి విన్నవించుగా అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాడుగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వాడ్రేపు నాగరాజ్ శర్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## మాతృ,శిశు ఆరోగ్యంపైనే దేశ భవిష్యత్



**బొబ్బిలి, ఏప్రిల్ 28: మేజర్ న్యూస్:** మాతృ, శిశు ఆరోగ్యం పైనే దేశభవిష్యత్ ఆధారపడి ఉన్నదని ప్రసూతి మరియు పిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ రోహిత్ కుమార్, డాక్టర్ మేరీ అగస్టీన్ లు అన్నారు. సోమవారం బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాతృ,శిశు ఆరోగ్య సంరక్షణ రోటరీ మాసోత్సవాల్లో భాగంగా ఇందిరమ్మ కాలనీ లోని ఏకీకృత ఆరోగ్య కేంద్రంలో తల్లులకు,గర్భిణీ స్త్రీలు గర్భసంకల్పం నుండి శిశు దశవరకు పోషణ, మరియు సంరక్షణ లపై అవగాహన కార్యక్రమం మరియు పౌష్టికాహార పంపిణీ ని క్లబ్ అధ్యక్షులు సిందిరి శ్రీనివాసన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ల ఆద్వర్యం లో నిర్వహించారు. రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ తల్లి బిడ్డల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నదని అవగాహన కార్యక్రమాలు, పౌష్టికాహార పంపిణీ వంటి వాటిని సమకురిస్తున్నదని దానిలో భాగంగానే గర్భిణులకు, తల్లులకు 15 వేల రూపాయలు విలువ చేసే బెల్లం వేరుశనగ ఉండలు, ఖార్జురాలు, జామ కాయలు, రాగి పిండి వంటివి పంపిణీ చేస్తున్నామన్నారు. డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ గర్భాదారణ ముందస్తు ఆరోగ్యం లో భాగంగా సమతుల్య ఆహారం, చిరుధాన్యాలు పప్పులు, ఆకుకూరలు తీసుకోవాలని, పూర్తి ఆరోగ్య పరీక్షలు తీసుకోవాలన్నారు. గర్భాదారణ సమయంలో ప్రతిరోజు 5 లేదా 6 చిన్న చిన్న బోజనాలను చేయాలని, ప్రోటీన్లు (మాంసం,చేపలు,గుడ్లు,బీన్స్, కాయలు) తీసుకుంటూ నీటిని ఎక్కువగా త్రాగుతూ ఉండాలన్నారు. ఫోలిక్ ఆసిడ్, కాల్షియమ్, ఇనుము మాత్రలు క్రమం తప్పకుండా వాడుతూ 9 నెలల కాలంలో 4 పర్యాయాలు డాక్టర్ పరిశీలనకు వెళ్లాలన్నారు. డాక్టర్ సలహా లేకుండా ఎలాంటి మందులు తీసుకోకూడదని, తేలిక పాటి వ్యాయామాలు చేస్తూఉండాలన్నారు. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఎప్పటికప్పుడు చేతులను శుభ్ర పరచుకోవాలన్నారు. పుట్టిన శిశువు పోషణ లో భాగంగా పుట్టిన ఒక గంటలోనే పాలు ఇవ్వాలని తల్లి ఇచ్చే మొదటి పసుపు పాలు బిడ్డకు మొదటి టీకా అని రోజుకు 8 నుండి 12 సార్లు తల్లి బిడ్డకు పాలివ్వాలన్నారు.6 నెలలవరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని 6 నెలల తర్వాత తల్లిపాలతో పాటు ప్యూరి చేసిన పండ్లు, కూరగాయలు ఇవ్వాలన్నారు. అవసరమైన టికాలు బి సి జి, హెప్-బి, పోలియో చుక్కలు పుట్టిన వెంటనే వెయుంచాలన్నారు. ఆ తరువాత పెంటావేలెంట్ టీకా 9 నెలలకు మీజిల్స్-రుబెల్లా టీకాలు ఇప్పించాలని కోరారు. శిశువు అభివృద్ధిలో ప్రతి 3 నెలలకు మార్పులు వస్తాయని 3 నెలలకు తలా స్థిరంగా పట్టుకోవడం, 6నెలలకు సహాయంతో కూర్చోవడం,9 నెలలకు వస్తువుని పట్టుకొని నిలబడటం,12 నెలలకు మొదటి అడుగులు అమ్మా,నాన్న అనే మాటలు వస్తాయన్నారు. వీటిలో ఏది లోపించిన వెంటనే డాక్టర్ కి చూపించాలని అవగాహన కల్పించారు. ఐ సి డి యెస్ ప్రాజెక్ట్ అధికారిణి విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అవగాహన కార్యక్రమాలను, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. అనంతరం పౌష్టికాహారాన్ని తో గా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్ సాయి కుమార్, సూపర్ వైసర్స్ అరుణ కుమారి,నిర్మాల రోటరీ ప్రతినిధులు శివ కాంత్, కృష్ణ మోహన్ తల్లులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మిరాకిల్ సంస్థ ఆర్థిక సాయం



**పూసపాటిరేగ,ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న వారిని అన్ని విధాల ఆదుకోవడమే తమ కర్తవ్యమని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. ఇటీవల తగరపువలస సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరగగా ఆ ప్రమాదంలో మిరాకిల్ సంస్థలో పనిచేస్తున్న లీల రంగోలి ఘటనా స్థలంలోనే మృతి చెందగా, శివ గణేష్ చికిత్స పొందుతూ తన స్వగృహానికి వెళ్లేందుకు డిశ్చార్జ్ అయ్యాడు. దీనితో విషయం తెలుసుకున్న మిరాకిల్ సాఫ్ట్వేర్ సంస్థ అధినేత లోకం ప్రసాద్ ఎమ్మెల్యే లోకం నాగమధువుతో కలిసి ఆయా కుటుంబాలను పరామర్శించారు. బాధితు కుటుంబాలతో కష్టసుఖాలను పంచుకొని వారిలో ఒకంత ధైర్యాన్ని నింపారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ఆయా కుటుంబాలకు రూ. 4 లక్షల చెక్కును అందజేయగా, చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన శివ గణేష్ కు రూ.6 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగమతి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలుసుకొని ఎంతో చింతించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, జరిగిన రోడ్డు ప్రమాదం చాలా దురదృష్టకరమని బాధ్యత కుటుంబాలు ఎంతో ధైర్యంగా ఉండాలన్నారు. ఏ ఆపద వచ్చినా భారతి కుటుంబాలకు కొండంత అండగా ఉంటామని, తమ ఆర్థిక సహకారాలు ఎప్పుడూ బాధితు కుటుంబాలకు ఉంటాయని ఈ సందర్భంగా బాధితు కుటుంబాలకు ఎమ్మెల్యే లోకో నాగమాతవి భరోసా ఇచ్చారు.




# ప్రజా సంక్షేమం కోసం రాబోయేది వైకాపా ప్రభుత్వమే

-ప్రతీ ఒక్క కార్యకర్త పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలి

-తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధుల వర్క్ షాప్ లో కోట

**ఆమదాలవలస, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్**



రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ప్రజల సంక్షేమం కోసం మరలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. విజయవాడ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధులతో వర్క్ షాప్ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ పరిస్థితులపై , పార్టీ పటిష్టత గురించి కోట గోవిందరావు చర్చించగా ఆయన పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సంపద సృష్టి పేరుతో తప్పించుకోవడం కూటమి అసమర్థ పాలనను నిదర్శనము అని తెలిపారు. సామాజిక న్యాయాన్ని ఆచరణ లోకి చూపిన పార్టీ ఒక్క వైసిపి పార్టీనే అని కొనియాడారు. హామీలు కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని ప్రజల గడప వద్దకే అందించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోఅభివృద్ధి , ప్రతీ ఇంటా సంక్షేమం వెల్లివిరిశాయన్నారు. అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన చంద్రబాబుది ఆవకాశవాద రాజకీయం అని , అధికారం చేపట్టిన నాటి నుండి దోచుకోవడమే కూటమి నేతల పాలన అని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు చెప్పని ఎన్నో హామీలను ప్రజలకు అందించారన్నారు. పది నెలల కూటమి పాలనకు గతంలో వైకాపా పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని, ప్రజల గుండెల్లో వైకాపా స్థానం ఎప్పటికీ సుస్థిరం అని పేర్కొన్నారు. కూటమి అరాచకాలను, దౌర్జన్యాలను , అసమర్థతను , వైఫల్యాలను ప్రతీ ఒక్క కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు . వైకాపా పార్టీ పుట్టిందే ప్రజల కోసం అనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతీ ఒక్క కార్యకర్తను సిద్ధం చేస్తూ సైన్యం లా కృషి చేద్దామని తెలిపారు. పార్టీ బలోపేతమే ప్రతీ ఒక్కరి ధ్యేయమని ,అదే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని తెలిపారు

## ఉపాధి వేతన దారుల ఆర్థిక సహాయం



**మెలియాపుట్టి. ఏప్రిల్ 28 . మేజర్ న్యూస్...**

మెలియాపుట్టి మండల కేంద్రంలోని పొందర వీధికి చెందిన సింహాచలం బెహరా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. సోమవారం స్థానిక ఉపాధి హామీ వేతనదారులు 11 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. సింహాచలం బెహర ఉపాధి హామీ పనులు చేసుకుని జీవనం సాగిస్తుంది. భర్త రెండు కిడ్నీలు పాడై అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ పోషణ కు ఇబ్బందులు పడుతున్నారు. ఆమె కష్టాన్ని చూసి తోటి ఉపాధి వేతనదారులు ఉడతా భక్తిగా 11 వేల రూపాయల నగదును ఉపాధి హామీ పనుల వద్ద సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య అందించారు. కిడ్నీ బాధితుడకు ఆర్థిక సహాయం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కోరారు. ఈ సెల్ నెంబర్ కు ఫోన్ పే 86393 46557 ద్వారా సహాయం చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని ధనలక్ష్మి బేహరా కోరుతున్నారు. ఉపాధి మెట్లు సుధీర్, సుమలత రెడ్డి,మేనక, అరుణ ,ఉపాధి వేతనదారులు ఉన్నారు.

## అప్స ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణవేణి నియామకం




**సరుబుజ్జిలి ఏప్రిల్ 28, మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల సంఘం ( అప్స) ఆర్గనైజింగ్ సెక్రటరీగా కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి నియమింపబడ్డారు. విజయవాడలో విధాన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఈ కమిటీని ఎన్నుకున్నారు. సరుబుజ్జిలి మండలం రొట్టవలసలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చెందిన కృష్ణవేణి అడ్మినిస్ట్రేషన్, ఎడ్యుకషన్, స్కూలు క్రమశిక్షణ విషయంలో, స్కూల్ నాణ్యతను, ఫలితాలు ఆధారంగా ఈ ఎంపికను చేసినట్లు కమిటీ తెలియజేసింది. ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం పట్ల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ హరినారాయణ, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంజినీరింగ్ విద్యకు బలమైన పునాది గణితం



నరసన్నపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:

గణితంలో బలమైన పట్టు ఎంసెట్‌లో విజయానికి దోహదపడుతుందని, ఇంజనీరింగ్ విద్యకు బలమైన పునాదిని అందిస్తుందని ప్రముఖ గణిత అధ్యాపకులు డా బివిఎల్ గణేష్ అన్నారు. సోమవారం స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో ఏ రోడ్ మ్యాప్ టు ఎంసెట్ కార్యక్రమంలో విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ సీబీఎస్ ఈ పుస్తకాలు చదవడం ద్వారా ప్రాథమిక అంశాలు తెలుస్తాయని తెలిపారు.గత ఐదు సంవత్సరాల ప్రశ్నపత్రాలను సాధన చేయాలన్నారు.స్థిరంగా, క్రమశిక్షణతో చదవాలని,చిన్న లక్ష్యాలు పెట్టుకుని వాటిని సాధించాలని,ఆత్మవిశ్వాసంతో పరీక్షకు హాజరవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ గా శివ్వాల సూర్యనారాయణ


**సరుబుజ్జిలి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్**



శ్రీకాకుళం డిసిసిబి చైర్మన్ గా సరుబుజ్జిలి మండలం షలంత్రి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు శివ్వాల సూర్యనారాయణ ఎంపికయ్యారు. ఈయన షలంత్రి ఎంపీటీసీగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. గతంలో సరుబుజ్జిలి మండల జడ్పీ టీసీగా, షలంత్రి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పనిచేశారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఈయన నియామకం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకానికి కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కు సూర్యనారాయణ ధన్యవాదములు తెలియజేశారు.

## ఒకే దేశం- ఒకే ఎన్నికలుతో రాష్ట్రాల అభివృద్ధి

**టెక్కలి ఏప్రిల్ 28, మేజర్ న్యూస్**




ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ వేదికగా స్టూడెంట్స్ ఫర్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ సమావేశానికి దేశం నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువత ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థి పరిషత్ ( ఏబీవీపి ) నుండి వచ్చి పార్టీలో చురుకుగా పనిచేసే 9 మంది యువ నాయకుల అవకాశంలో శ్రీకాకుళం జిల్లాకి చెందిన భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి పాల్గొన్నారు. ఒక సాధారణ కార్యకర్త అయిన నేను ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఒకే దేశం -ఒకే ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, అదేవిధంగా దేశంలో ఉండే అన్ని రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించినట్లయితే ఎన్నికల సంబంధిత వ్యయాన్ని తగ్గిస్తూ దేశంలో ఉండే అన్ని రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ వన్ నేషన్ వన్ ఎలక్షన్ నిర్వహించడం భారతదేశాన్ని మరింత శక్తి వంత దేశం గా చేస్తూ, జాతీయ ఐక్యత వైపు ఒక సాహసోపేతమైన దశను సూచిస్తుందనీ తెలియజేస్తూ, దేశంలో ఉండే అన్ని రాష్ట్రాల్లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ యొక్క ఆవశ్యకత, ప్రయోజనాలు మరియు ముఖ్య ఉద్దేశం నేటి యువతకి, విద్యార్థులకి, మరియు ప్రజలకి పెద్ద ఎత్తున చేరువ చేసే విధంగా ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.

# పలాసలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి సన్నాహాలు.

**పలాస,ఏప్రిల్ 28, మేజర్ న్యూస్.**

స్థలాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ్.



పలాస కాశీబుగ్గకు మహర్దశ పట్టబోతుంది.. ఎన్నో బాలారిష్టాలు దాటుకుని పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది.కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి ప్రభుత్వ స్థలం 9.5 ఎకరాలను సోమవారం కేంద్రీయ విద్యాలయ అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ్ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ బృందం సభ్యులు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి 19 వ వార్డు సూది కొండకు ఆనుకొని ఉన్న ఈ స్థలం కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి అనువుగా ఉందని తెలిపారు. 2025 -26 సంవత్సరంలో తరగతులు ప్రారంభించేందుకు అనువుగా ఉన్న పలాస రైల్వే కాలనీ లో గల రైల్వే పాఠశాల భవనాలను పరిశీలించారు.కేంద్ర క్యాబినెట్ లో ఆమోదం పొందిన వెంటనే పలాసలో తరగతులు ప్రారంభిస్తామన్నారు.జిల్లా ఎంపీ,పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండ్కర్,పలాస ఆర్డిఓ జే వెంకటేష్,పలాస తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి,మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావులతో చర్చించి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో విశాఖ శ్రీకాకుళం కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ లు కమల్ జీత్,సుయాబ్ ఆలం,ఎపీ టిపిసి చైర్మన్ వజ్జ బాబురావు,జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు, టిడిపి పలాస పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు,పలాస పట్టణ టిడిపి కార్యదర్శి సప్పు నవీన్,అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ లక్ష్మణరావు,బిసి సెల్ అధ్యక్షులు లొడగల కామేశ్వరరావు,గాలి కృష్ణారావు,దువ్వాడ శ్రీకాంత్, జోగ మల్లి,టంకాల రవిశంకర్ గుప్తా,మలిపెద్ది నరేంద్ర కుమార్ (చిన్ని),అనిల్ శర్మ,తమ్మినేని గంగరావు,కొండె.నర్సింహులు,దడియాల నరసింహులు,జనసేన జిల్లా కార్యదర్శి సంతోష్ పండా,పలాస బిజెపి కన్వీనర్ రామానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్య


## ఆన్‌లైన వీసీలో పాల్గొన్న అధికారులు



**బొబ్బిలి, ఏప్రిల్ 28: మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ అంబేద్కర్ సోమవారం నిర్వహించిన విసి సందర్భంగా బొబ్బిలి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రామ్మోహనరావు తో పాటు తహసీల్దార్ ఎం శ్రీను, మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, ఎంపిడిఓ పి.రవికుమార్ లు పాల్గొన్నారు. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు ఈవోపిఆర్డి, మున్సిపల్ ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.3 లక్షలు



**చీపురుపల్లి ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** చీపురుపల్లి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం యొక్క హుండీ ఆదాయం రూ . మూడు లక్షలు వచ్చింది. హుండీలను శ్రీ మన్నార్ రాజగోపాల స్వామి గ్రూపు దేవాలయములు విజయనగరం కార్యనిర్వహణాధికారి ఎం వంశీ లక్ష్మీ సమక్షంలో దేవాలయం వద్ద బుధవారం లెక్కించారు. మార్చి ఐదు నుండి ఏప్రిల్ 28 వరకు రూ. 3,02,763 లు ఆదాయం వచ్చినట్టు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి బి.శ్రీనివాస్, పోలీసు సిబ్బంది మంగ, పొట్నూరు త్రినాథ్, భక్తులు, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది ఫాల్గొన్నారు.

## బాలికల రక్షణ పై శిక్షణ పొందిన అంశాలను విధిగా అవగాహన కల్పించాలి



**బాడంగి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** బాలికల భద్రత, హక్కులు మరియు శారీరక, మానసిక అభివృద్ధి కోసం మే 2 నుండి జూన్ 10 వ తేదీ వరకు ప్రత్యేక అవగాహన సదస్సుల సిరీస్ మండలం లోని అన్నీ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ఐసిడిస్ పిఓ కె. రాజ్యలక్ష్మి అన్నారు సోమవారం ఆమె ఆద్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మండలం లోని అంగన్వాడీ వర్కర్స్, మహిళా పోలీసులు అందరు కు కిషోర్ బాలికల రక్షణా పై అవగాహన శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు ఈసందర్భంగా ఆమె బాలికల వివిధ సమస్యలు, చట్టాలు, లైంగిక దాడులు, ఆరోగ్య సలహాలు, న్యాయ సహాయం మరియు ఇతర కీలక అంశాలపై అవగాహన కల్పించారు ప్రతి మూడు నుండి నాలుగు రోజులకోసారి కొత్త అంశంపై సెషన్ నిర్వహించబడుతుంది అన్నారు ఇక్కడ నేర్చుకున్న అంశాలన్నింటినీ అంగన్వాడీ కేంద్రాల్లో విధిగా అవగాహన కల్పించాలని ఆమె అన్నారు ముఖ్యంగా విద్యా హక్కులు, లైంగిక వేధింపుల నివారణ, ఆరోగ్య చిట్కాలు వంటి అంశాలపై నిపుణులు మార్గనిర్దేశం చేయనున్నట్లు ఆమె విలేకరుల కు తెలిపారు ఈ కార్యక్రమం బాలికలకి స్వయం బలం పెంపొందించడానికి మరియు వారికి సురక్షితమైన భవిష్యత్తు సిద్ధం చేయడంలో కీలకంగా మారనుంది అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సెక్టార్ సూపర్వైజర్లు ఏ శ్రీదేవి, వై వి నాగమణి, ఎస్.కె గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో వర్క్ ఫ్రమ్ హోం.. రెండేళ్లుగా విధులకు ఏపీఓ డుమ్మా

### ఉద్యోగం లేని చోట డ్యూటీ సర్టిఫికెట్


### ఏపీఓకి డ్వామా అధికారుల అండదండలు.?

**మెరకముడిదాం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** మండలంలో ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ ఉద్యోగం దోబూచులాటగా మారింది. ఇక్కడ పనిచేస్తున్న ఏపీఓ ఉద్యోగ విధులు నిర్వహించకుండా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ లో డ్యూటీ చేసినట్లు సర్టిఫికేట్ తెచ్చుకొని "వర్క్ ఫ్రమ్ హెూమ్" పేరుతో ఉద్యోగ విధులు నిర్వర్తిస్తున్న విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఇదంతా తెలిసి కూడా ఏపీఓ విషయంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో ఆ శాఖపై అనేక విమర్శలు వస్తున్నాయి. నిత్యం క్షేత్ర స్థాయిలో ఉండ వలసిన ఏపిఓ ఉద్యోగం ఇంటిదగ్గర నుంచి చేయటం ఏమిటని మండల ప్రజానీకం నవ్విపోతోంది. జరుగుతున్న తీరు చూస్తుంటే డ్వామా అధికారులు అండదండలు, రాజకీయ నాయకులు ఆశీస్సులు ఈ ఏపిఓ కి పుష్కలంగా ఉన్నాయన్నది అర్థమవుతుంది. గత రెండు సంవత్సరాలు కిందట ఏపీఓ గా ఇక్కడ విధుల్లో జాయిన్ అయిన మీసాల. శ్రీనివాసరావు కొన్ని కారణాలు చూపించి ఏపీఓ గానూ, ఏపీడి గాను ఇక్కడే ఉద్యోగ బాధ్యతలు ఇష్టం లేక కష్టం మీద నిర్వహిస్తున్నారు. ఆయనకు ఇక్కడ ఉద్యోగం చేయుటకు ససేమిరా ఇష్టం లేదు. ప్రజా ప్రతినిధులకు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులకు ఆ విషయం తెలిసికూడా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన రెగ్యులర్ ఉద్యోగం చేస్తున్నది మెరకముడిదాం మండలంలో అయినా, విధులకు రాకుండా డ్యూటీ సర్టిఫికేట్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుండి తెచ్చుకొని నెల, నెలా మెరకముడిదాం మండలం నుండే జీత, భత్యాలు పొందుతున్నారు. నీతికి, నిజాయితీకి, సత్యానికి, ధర్మానికి మారు పేరుగా చెప్పుకుంటున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు ఏ ప్రాతిపదికన డ్యూటీ సర్టిఫికెట్ ఇస్తున్నారన్నది వారికే తెలియాలి. ఏపీఓ ఉద్యోగం అన్నది అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. కోట్ల రూపాయిల బిల్లులు అతనే " కీ ' పెట్టాలి. ఏపిఓ విధులకు రానప్పుడు ఈ" కీ " పెడుతున్నారన్న దానిపై ఆనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఏపిఓ విధులకు హాజరు కాకపోవడంతో కాలు నొప్పికి, కంటి నొప్పికి ఒకటే మందు అన్నట్టు ఆ శాఖలో ఉన్న ప్రోగ్రాం అధికారి గా ఉన్న ఎంపీడీఓ, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ నే ఏపిఓ విధులను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆర్థిక పరమైన వ్యవహారాలకు సంబంధించిన ఏపీఓ" కీ " ఎవరు పేరున పెడుతున్నారన్నది అంతా గొప్యంగానే ఉంచుతున్నారు. దీనిపై పూర్తి వివరాలు మరో కథనంలో చూద్దాం. గడిచిన సంవత్సర కాలంగా, సమస్యల మీద సమస్యలు ఉపాధి ఉద్యోగులను చుట్టు ముడుతూనే ఉన్నాయి. నిత్యం ఏదో వివాదం. కొందరిపై కోర్టు కేసులు, కొందరిపై సస్పెన్స్ లు, మరి కొందరుపై విచారణల పరంపరలు కొనసాగుతూనే ఉన్నాయి. కోట్లాది రూపాయల తో ఈ శాఖ ద్వారా పనులు జరుగుతున్నా, ఈ శాఖకు పథకాన్ని నడిపించే సారధి లేక పోవడం సిగ్గు చేటుగా ఉందని మండల ప్రజలు బహిరంగంగా నే వ్యాఖ్యానించడం గమనార్హం. ఉపాధి హామీ భవన వాస్తు దోషం కూడా ఒక కారణమని తల మెరిసిన రాజకీయ నాయకుడు ఒకరు వ్యాఖ్యానించడం" జరిగింది. ఈ కారణంగానే ఇందులో ఉన్న మండల పరిషత్ కార్యాలయం మార్పు జరిగిందని తెలుస్తోంది. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఏపీఓని నియమించాలన్న డిమాండు వినిపిస్తోంది.

### ఏపీఓ డ్యూటీ సర్టిఫికేట్ డ్వామానే ఇస్తుంది : ఎంపీడీఓ

మెరకముడిదాం మండలంలో రెగ్యులర్ ఏపీఓ గా విధులను నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు డ్యూటీ సర్టిఫికేట్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారు ఇస్తున్న మాట వాస్తవమేనని, "మేజర్ న్యూస్" అడిగిన వివరణకు మండల పరిషత్ అధికారి మరియు ఉపాధి హామీ ప్రోగ్రామింగ్ అధికారి గొర్లె. భాస్కర రావు సమాధానం ఇచ్చారు.

## జజ్జువ గ్రామం సందర్శించిన ఎమ్మెల్యే జయ కృష్ణ



**సీతంపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** సీతంపేట మండలం జజ్జువ గ్రామానికి చెందిన జయక్రిష్ణ గారి అభిమాని పాపారావు దంపతుల ఆహ్వానం మేరకు కుమారి సుజాత యొక్క రజస్వల వేడుకలో గౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ గారు పాల్గున్నారు. ఎమ్మెల్యే తో పాటు మండల టీడీపీ అధ్యక్షులు తోట మొఖలింగం, ఐటీడిపి కోర్డినేటర్ హెచ్ పవన్, చెంద్రశేఖర్, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లను సందర్శించిన జేసీ శోభిక



**ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** మండలంలోని గొట్టమంగళా పురం, చినమంగళాపురం గ్రామాల్లోని ఇసుక రీచులను సందర్శించి, స్టాక్ పాయింట్లను జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక పరిశీలించారు. అక్కడ వివరాలను సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి వివరించారు. ఈమె తో పాటు పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## భద్రగిరి ఆర్ ఐటిఐలో ప్రవేశాలకు ప్రకటన

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, భద్రగిరి రెసిడెన్షియల్ పారిశ్రామిక శిక్షణ సంస్థలో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఐటిఐ లో సీట్లు కొరకు దరఖాస్తులు పెట్టుకునేవారు ఈనెల 28 నుంచి మే నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్లో %ట్ఱ.ఖజా.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్కు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రిషన్ లో 20 సీట్లు, ఫిట్టర్ లో 20, కంప్యూటర్ అప్లికేషన్లో 48 సీట్లు, వెల్డర్ గ్రూపులో 20, డ్రెస్ మేకింగ్ గ్రూపులో 40 సీట్లు చెప్పున కలవని అన్నారు.

## రెట్రో సినిమాలో ఆదివాసీలను కించి పరిచే వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి



**సీతంపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం సీతంపేట ఆదివాసి జాయింట్ ఫ్యాక్షన్ కమిటీ ఇటీవల రెట్రో సినిమా ప్రమోషన్ ఫంక్షన్ లో హీరో విజయ్ దేవరకొండ ఆదివాసీలపై చేసినటువంటి వ్యాఖ్యలను జేఏసీ ఖండించింది. రెట్రో సినిమా ప్రమోషన్ ఫంక్షన్ లో భాగముగా గిరిజనులకు కించపరిచే విధంగా 500 ఏళ్ల నాటి చరిత్ర తెలిసినట్లు గిరిజనులకు హేళన చేస్తూ వేదికలపై మాట్లాడడం సరికాదని, దీన్ని తీవ్రంగా జేఏసీ ఖండిస్తూ, వెంటనే తమ వ్యాఖ్యలను వెనుక తీసుకోవాలని లేని పక్షంలో ఆదివాసి సమాజం నుండి తీవ్రమైన న్యాయ పరమైన చిక్కులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఆదివాసి జాయిన్ ఫ్యాక్షన్ కమిటీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు,ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు సవర చిరంజీవులుసీతంపేట ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ కార్యదర్శిలు,బిడ్డిక ఉమామహేశ్వరరావు,కొండగొర్రి భాస్కరరావు, తోయిక తిరుమలరావు,సవర విష్ణు,బిడ్డిక రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# జీవీఎంసీ ఉన్నతాధికారులతో మేయర్ సమీక్ష



**నెల్లిమర్ల, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మేయర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అందించే మౌలిక వసతులపై , నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు కల్పించవలసిన ప్రజారోగ్యం, వీధిలైట్లు, తాగునీరు మొదలైన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ ప్రజారోగ్యం దిశగా నిత్యం అధికారులు వార్డులలో పర్యటించి పారిశుధ్య మెరుగుకు కృషిచేసి విశాఖ మరింత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీరు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ తాగునీటి విభాగపు అధికారులను ఆదేశించారు. జీవీఎంసీలో అనవసరపు అదనపు ఖర్చులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచి పాలన ప్రజలకు అందించేందుకు సూచనలు, సలహాలు అందించి సహకరించాలన్నారు. అధికారులు గీతలు, హద్దులు దాటి విధులు నిర్వహించరాదని సూచించారు. జీవీఎంసీ డాష్ బోర్డు, సిటీ ఆపరేషన్స్ సెంటర్ సమాచారం నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు వార్డులలో పర్యటిస్తానని మేయర్ తెలిపారు. ఇంతవరకు టెండర్లు తీసుకొని పనులు చేపట్టలేని వారిపై దృష్టి సారించి పనులు సకాలంలో జరిగేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాగునీటి విభాగానికి 8 కోట్లు మంజూరు అయ్యాయని వాటితో నీటి ట్యాంకులు, పైపులైన్ల మరమ్మత్తులు, కొత్త బోర్లు ఏర్పాటు, పాత బోర్ల మరమ్మత్తులు చేపడతామని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు కె.శివప్రసాదరాజు మేయర్ కు వివరించారు. వీధిలైట్లు నిర్వహణ లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జీవీఎంసీ నిధులు వినియోగంలో ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలన్నారు. ఇకపై నిత్యం వార్డుల్లో పర్యటిస్తానని మేయర్ అధికారులకు తెలిపారు. చలివేంద్రాలు పటిష్టంగా ,పరిశుభ్రతతో నిర్వహించాలని ప్రధాన ఇంజనీర్ కు మేయరు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, పిడి-యు.సి.డి పి.ఎమ్.సత్యవేణి, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, కార్యదర్శి బి.వి.రమణ, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు, సిటీ ప్లానర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కురుపాం నియోజకవర్గానికి 399 పింఛన్లు మంజూరు

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గానికి 399 పింఛన్లు మంజూరు చేసినట్లు కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తెలిపారు. గతంలో చనిపోయిన వారి భార్యలకు కూట మి ప్రభుత్వం వచ్చిన తర్వాత కురుపాం నియోజకవర్గానికి 399 పింఛన్లను మంజూరు చేశామ న్నారు. గుమ్మలక్ష్మీపురం మండలా నికి 63, గరుగుబిల్లి మండలానికి 86, కొమరాడ మండలానికి 66, జిఎంవలస మండలానికి 122, కురుపాం మండలానికి 51 చొప్పున పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. మే 1వ తేదీ నుండి ఈ పింఛన్లను పంపిణీ చేయనున్నామన్నారు.

## ప్రశాంతంగా మిగులు సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష



**నెల్లిమర్ల, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** జిల్లాలో ఉన్న ఏడు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్ల(బ్యాక్ లాగ్) భర్తీ కోసం సోమవారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ ప్రవేశ పరీక్షకు 218 మంది విద్యార్థులు హాజరయ్యారు. నాలుగు బాలికలు, మూడు బాలుర పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వరకు మిగులు సీట్లు భర్తీ చేసేందుకు నెల్లిమర్ల బాలికల పాఠశాలలో ఈ పరీక్ష నిర్వహించారు. మొత్తం 327 మంది దరఖాస్తు చేసుకోగా 109 మంది గైర్హాజరయ్యారు. జిల్లా కన్వీనర్ డాక్టర్ కేబీబీ రావు ఆధ్వర్యంలో జరిగిన పరీక్షను మత్స్యకార బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె ఈశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పర్యవేక్షించారు.

## ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు



**మక్కువ, ఏప్రిల్ 28,(మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, వెంకటభైరపురం గ్రామంలో గల ఎమ్మెస్సార్ ఫౌండేషన్ తమ స్వంత నిధులతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టింది. ఈ మేరకు సోమవారం నాడు తమ స్వగ్రామైన వెంకటభైరపురం గ్రామం నుండి డి శిర్లాం గ్రామానికి వెళ్ళే సుమారు కిలోమీటరు రహదారి గోతులుగా మారి మరమ్మతులకు గురైంది. రోడ్డు మరమ్మత్తులకు గురి కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధ్యక్షులు మరడ శ్రీనివాసరావు స్పందించి తన సొంత నిధులు 50 వేల రూపాయలు వెచ్చించి సొంత పర్యవేక్షణలో రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగింది. ఈ ప్రజా ప్రయోజన కార్యక్రమంలో తమ వెంట ఉంటూ సహకరించిన వెంకటభైరపురం, డి శిర్లాం గ్రామాలకు చెందిన మరడ సాయిరాం , రెడ్డి శ్రీరాం, పాము అప్పలస్వామి ,జాగాన శ్రీను (డి.శిర్లాం) , దాసరి వెంకటరమణ , మాజీ సర్పంచ్ తీళ్ల రామకృష్ణ , జాగాన. తిరుపతి నాయుడు, గేదెల తిరుపతినాయుడు, గుల్ల సింహాచలం , ఉరిటి సింహాచలం , తంగుడు తవిటినాయుడు లకు ఎమ్మెస్సార్ ఫౌండేషన్ తరపున అధ్యక్షులు మరడ శ్రీనివాసరావు పేరు పేరున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధ్యక్షులు మరడ శ్రీనివాసరావు మాట్లాడుతూ... సమాజం సేవే పరమావధిగా తమ ఫౌండేషన్ పనిచేయడం జరుగుతుందని తెలిపారు.

## నేడు బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం



**బొబ్బిలి ఏప్రిల్ 28: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీ చైర్మన్ పై మంగళవారం జరగబోయే అవిశ్వాసం జరగనుంది. ఇప్పటికే వైఎస్సార్ సీపీ అసమ్మతి కౌన్సిలర్ లు తెలుగు దేశం పార్టీ కి మద్దతు ఇవ్వడం తో వారిని వేరే ప్రదేశానికి తరలించారు. ఇటీవల రెండు రోజులు గా తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్ లకు వైఎస్సార్ సీపీ నాయకులు సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలియడంతో తెలుగు దేశం పార్టీ నాయకులు అప్రమత్తమై వారిని కూడా రహస్య ప్రదేశానికి తరలించారు. ఏది ఏమైనప్పటికీ అవిశ్వాసం ఓడిపోతుందని వైఎస్సార్ సీపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఏం జరుగుతుందో మంగళవారం వరకు వేచి చూడాల్సిందే. మున్సిపల్ చైర్మన్ పై మంగళవారం జరగనున్న అవిశ్వాసం జరగనున్న దృష్ట్యా ఎన్నికల అధికారి, బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు పరిశీలించారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం సమావేశం హాలులో చేసిన ఏర్పాట్లను అక్కడ ఉన్న మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామ్మోహనరావు మాట్లాడుతూ అవిశ్వాసం తీర్మానం విషయంలో సంబంధించిన అధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



ఆరిలోవ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్

విశాఖ, ఆరిలోవ, కొమ్మాది, 1 టౌన్ ఏరియా, జాలారిపేట, డాబాగార్డెన్స్, రేసపువానిపాలెం ప్రాంతంలో 35 సంవత్సరాలుగా మహిళలకు, యువతకు, ట్రాన్స్ జెండర్ లు కు మ్యు చువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్ ఎండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సిస్టర్ నిర్మల ఆధ్వర్యంలో ఎన్నో కార్య క్రమాలు రూపొందిస్తూ, పర్యా వరణం కోసం కృషి చేస్తుందని ఆరిలోవలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రత్యాషా బృందం తెలిపారు. సిప్టర్ నిర్మల అందించిన స్ఫూర్తితో ఈ ప్రయాణాన్ని ప్రారంబించాము. సిస్టర్ మహిళలందరికీ ఎన్నో చట్టాలు నేర్పించారు. అందులో భాగంగా 56 మంది మహిళలు జిల్లాకోర్ట్ లో పారాలీగల్ వాలంటీర్ ట్రెయినింగ్ పొందారు. గృహహింస చట్టం, రైట్ టు ఫుడ్, రైట్ టు ఇన్ ఫర్మే షన్ వంటి చట్టాలు నేర్చు కొని ఆరిలోవ పరిసర ప్రాంతాలలో అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన పథకం వంటివి మోనిటరింగ్ చేయడం, అన్యా యాన్ని ప్రశ్ని0చడం చేయడంతో పాటు అవి సరిగా పనిచేసేలా చూస్తున్నారు. 11 మంది సభ్యులతో ప్రత్యాశ టీమ్ ని ఏర్పా టుచేసి ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటున్నారు. అలాగే ఎన్నో కుటుంబాలు కుటుంబ తగాదాలుతో చిన్న విషయాలకు విడిపోయి కోర్ట్ కు వెళ్ళి డైవోర్స్ తీసుకోవటం, లేదు అంటే కొన్నిసంవత్సరాలు విడిగా బ్రతుకుతున్నారు. దీనిద్వారా వారి పిల్లల భవిష్య త్ పాడయిపోయి చదువులు దెబ్బతింటున్న సందర్భంలో అటువంటి వాళ్ళుచిన్న చిన్న తగాదాలకు పోలీసుస్టేషన్ కు వెళ్ళ కుండా మా వద్దకు వచ్చిన కేసులకు మిడియేషన్ చేసి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం ద్వారా గత 15 సంవత్స రాలు దాదాపు 200 విడిపోయిన కుటుంబాలను కలపడం జరిగింది. ఫ్యామిలీ తగాదాలే కాకుండా ఆస్తి తగాదాలు యువతకు కౌన్సె లింగ్ వంటివి కూడా నిర్వ హిస్తూ ప్రత్యాశ టీమ్ మెంబర్స్ ఎంతో సహృదయంతో ఎటువంటి స్వార్థం లేకుండా వారి సమయాన్ని వెచ్చిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## బాల్య వివాహాలు నుంచి పిల్లలను కాపాడుదాం

**- విశాఖ జిల్లా కోఆర్డినేటర్ డేవిడ్ రాజు**




ఆరిలోవ, ఏప్రిల్28, మేజర్ న్యూస్

విశాఖ జిల్లాలో పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న ఆఫ్ హెూల్డ్ సంస్థ ఆర్గనైజేషన్ డైరెక్టర్ పి లీప్ , ఆఫ్ హెూల్డ్ విశాఖ జిల్లా కోఆర్డినేటర్ జి. డేవిడ్ రాజు వివాహాలను నిరోధించడానికి మత కులాలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సోమవారం పెదగదిలి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ మత నాయకుల నుండి లభించే సహకారం, మద్దతు మాకు ఎంతగానో అవసరమైనదని ఈ అక్షర తృతీయ కు జిల్లాలో ఒక్క బాల్యవివాహం కూడా జరగనివ్వమని అన్నారు. పిల్లల హక్కుల రక్షణ, పరిరక్షణ కోసం దేశంలోని పౌర సమాజ సంస్థల జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ విశాఖపట్నం నేతృత్వంలో బాల్యవివాహాలను నిరోధించడానికి వివిధ మతాల వివాహాలను నిర్వహించే పూజారులతో అవగాహన ప్రచారాన్ని ప్రారంభించామన్నారు. జిల్లాలోని అనేక దేవాలయాలు, మసీదులు, చర్చిలు బాల్యవివాహాలు అనుమతించబడవని బోర్డులు పెట్టమన్నారు. 2030 సంవత్సరం నాటికి దేశం నుండి బాల్యవివాహాలను నిర్మూలించే లక్ష్యంతో జె ఆర్ సి బాల్య వివాహ వివాహరహిత భారతదేశంలో ప్రచారాన్ని చేసి పూర్తిగా నిర్మూలించే దిశగా ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫ్ హెూల్డ్ విశాఖ జిల్లా కోఆర్డినేటర్ జి డేవిడ్ రాజు, కమ్యూనిటీ సోషల్ వర్కర్ చక్రవర్తి, కే. వై రత్నం పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ



**సీతానగరం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** మండలం వెంకటాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మట్టి పరీక్ష నిమిత్తం మట్టి నమూనాలు తీయడం జరిగింది. ఈ సందర్భంగా మండలం మొత్తంగా 1244 నమూనాలు తీయవలసి ఉండగా ఇప్పటి వరకు 182 నమూనాలు తీయడం జరిగింది అని మిగిలిన నమూనాలు తీయడం జరుగుతుంది అని తెలిపారు అనంతరం రైతులతో మాట్లాడుతూ నమూనా తీసే విషయం గా మొదటిగా నమూనా సేకరించే క్షేత్రం ను ఎంచుకోవాలి. తర్వాత ఎకరానికి 8 చోట్ల రాండమ్ గా నమూనా సేకరించాలి. 15 సెంటి మీటర్లు లోతు లో "వి" ఆకారం లో గుంట తీసుకోవాలి. తర్వాత కింద నుండి పైన వరకు అన్ని పొరలలో మట్టి వచ్చేలా అన్ని చోట్ల మట్టి తీసుకోవాలి అలా సేకరించిన మట్టి బాగా కలిపి క్వారంటైన్ పద్ధతిలో 500 గ్రాములు వచ్చే వరకు తీసుకోవాలి అని తెలియచేశారు. భూసార పరీక్షలు చేయించడం వలన ఎరువులు ఏ మోతాదు లో వాడాలో , ఏ పంట వేయుటకు నేల అనుకూలంగా ఉన్నదో తెలుస్తుంది కావున రైతులందరూ వారి గ్రామాల లోని రైతు సేవ కేంద్రం లో సిబ్బంది కి మట్టి నమూనా లు సేకరణ లో సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామా వ్యవసాయ సహాయకులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాంచ్ లైబ్రరీలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైందని గ్రంథాలయ ఇన్చార్జ్ డి. సుకన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు రకాల ఆటల పాటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మే నెల ఆరవ తేదీన బహుమతులు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వీఆర్వో జి.భాస్కరరావు, మహిళా పోలీసు లక్ష్మి, సచివాలయ వెటర్నరీ సహాయకులు ఝాన్సీ, అంగన్వాడీ టీచర్ సుధా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



**సీతంపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** సీతంపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల 2 మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు. సీతంపేట మండలంలోని వెంపలగూడ, రాజు గారి గూడ మినీ అంగన్వాడీ కేంద్రాలలో రెండు కార్యకర్త పోస్టులకు. ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనిలో భాగంగా వెంపలగూడ కేంద్రానికి దరఖాస్తు చేసుకున్న ముగ్గురు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజుగారి గూడ కేంద్రానికి ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో దానికి ఇంటర్వ్యూ నిర్వహించలేదు. ఎంపికైన అభ్యర్థులకు తర్వాత సమాచారం అందిస్తామని ఈ సందర్భంగా పీవో అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ వో విజయపార్వతి, సిడిపిఓలు రంగలక్ష్మి, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 33 వినతులు



**సీతంపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం నిర్వహించారు. మెలియాపుట్టి మండలం గొడ్డ గ్రామానికి చెందిన పెద్దింటి పోలమ్మ తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కొత్తూరు మండలం ఎగువ దొండమాను గూడ గ్రామస్తులు గ్రామానికి త్రాగునీరు బోరు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. చాపరాయి గూడ గ్రామానికి చెందిన ఆరిక ఎల్లారు సీసీ రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఎగువ సంకిలి గ్రామానికి చెందిన సవర నరేష్ వరద గోడ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు మండలం బలద గ్రామంలో చేపట్టిన అంగనవాడి భవనం పెండింగ్ బిల్లును చెల్లించాలని వినతిపత్రం సమర్పించారు. దోనుబాయి గ్రామానికి చెందిన కె.సుశీల అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. మెలియాపుట్టి మండలం పెంగువాడ గ్రామానికి చెందిన లంబ బోడమ్మ జీడిమొక్కలు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. భామిని మండలం కడంబసింగి గ్రామంలో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం పాండ్ర సీదిమానుగూడకు చెందిన సవర జమ్మ రచ్చబండ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం దిబ్బగూడ గ్రామానికి చెందిన మేరీ కుట్టు మిషన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. సీతంపేట మండలం దుగ్గి గ్రామానికి చెందిన ఆరిక రవీంద్ర నాటు కోళ్లు పెంచుకొనుటకు రేకుల షెడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఈఈ రమాదేవి, డిడి అన్నదొర, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ కుమార్, వెలుగు ఏపీడి, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందే రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకొని, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సమస్యను బట్టి 24 గం.ల నుంచి 48 గం.ల్లోగా పరిష్కారం కావాలని సూచించారు. సమస్య పరిష్కారంతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, పరిష్కారం కాని సమస్య ఉంటే అందుకు గల కారణాలను సవివరంగా పూర్తి సమాచారంతో అర్జీదారుకు తెలియజేయాలని అన్నారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కె.ఆర్.ఆర్.సి ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సుధారాణితో కలసి కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు, అర్జీలను సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవిన్యూ సమస్యలపై ఎక్కువ వినతులు రాగా, రీసర్వే, భూ వివాదాలు, ఉపాధి అవకాశాలు, పౌర సరఫరాల సేవలు, గృహ పట్టాలు, గృహాల మంజూరు, పింఛన్లు, తదితర సమస్యలకు సంబంధించిన మొత్తం 88 మంది అర్జీదారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరుకు వినతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్,బి.శ్యామల, డా.ఎస్.మన్మధరావు, డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు బి.చంద్రశేఖర్, ఓ.ప్రభాకరరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీర్ కె.చలపతిరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, డీఎల్డీఓ రమేష్ రామన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన సమయంలో ఫిర్యాదులను పరిష్కరించాలి

### పార్వతీపురం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ :** ఫిర్యాదుదారులు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి, సమస్యలను వివరించి, చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త,అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 10 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



## ఐటీడీఏ పరిధిలో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకే కేటాయించాలి




**సీతంపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:** పార్వతీపురం మంజూరు జిల్లా సీతంపేట మండలం సీతంపేట ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పలు ఆదివాసి సమస్యల పైన మీడియా పూర్వకంగా చర్చించడం జరిగినది. జేఏసీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో ఆదివాసీలకు పూర్తిస్థాయిలో అన్యాయం జరిగిందని, ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీ జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త జీవోను ఏర్పాటు చేసి ఆదివాసీలకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. ఐటీడీఏ పరిధిలో గల డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులు శత శాతం గిరిజనులకే ఇవ్వాలి అని కోరడం జరిగినది. ఇటీవల కాలంలో ఐదవ షెడ్యూల్ పరిధిలో గల పీసా కమిటీలను ఏర్పాటు చేసి ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఎన్నికలు చేపట్టి వారికి చట్టపరంగా నియమించడం జరిగినది. కానీ వారికి ఎటువంటి అధికారాలు ఉన్నాయో ప్రభుత్వం వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి, వెంటనే మండల స్థాయి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను నియమించాలని కోరడమైనది. 1/70 చట్టము పటిష్టముగా అమలుపరిచి ప్రభుత్వ భూములు, 29 ఎల్ టి ఆర్ కేసులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు,ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు సవర చిరంజీవులు,సీతంపేట ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ కార్యదర్శులు బిడ్డిక ఉమామహేశ్వరరావు,కొండగొర్రి భాస్కరరావు, తోయిక తిరుమలరావు,సవర విష్ణు, బిడ్డిక రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## నైతిక విజయం వైసీపీదే



**పాలకొండ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** పాలకొండ నగర పంచాయతీ చైర్మన్ ఎన్నికలో నైతిక విజయం వైసీపీదేనని ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే కళావతిలు అభివర్ణించారు. సాంకేతికంగా వైసీపీకి బలముందని, కూటమి నేతలు ప్రభుత్వ అధికారంతో రిజర్వేషన్ ప్రాతిపాదికన చైర్మన్ పోటీ అర్హత ఉన్న వైసీపీ పార్టీ నుంచి గెలిచిన 2వ వార్డు కౌన్సిలరు మల్లేశ్వరిని ప్రలోభపెట్టి తీసుకెళ్లారని ఆరోపించారు. సోమవారం వైసీపీ నేతలు ఎమ్మెల్సీ స్వగృహంలో విలేఖర్లతో మాట్లాడారు. పాలకొండ నగర పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జరిగిన పరిణామాలపై విలేకర్లకు వివరించారు. కూటమి ప్రభుత్వం కౌన్సిలరు మల్లేశ్వరి మభ్యపెట్టి తీసుకెళ్లారని, నగర పంచాయతీ పాలకవర్గంలో వైసీపీకి పుష్కలమైన బలముందన్నారు. మల్లేశ్వరి మేమంతా అండగా ఉంటామని చెప్పినప్పటికీ కూటమిలోకి వెళ్లిందన్నారు. మల్లేశ్వరి వైసీపీ తరుపున గెలిచి, కూటమిలో వెళ్లడం వెనుక కూటమి నేతలు నగర పంచాయతీ పీఠాన్ని దక్కించాలన్న కాంక్ష ఉందని, వైసీపీ మాత్రం సాంకేతికంగా, నైతికంగా విజయం సాధించిందన్నారు. మల్లేశ్వరి చైర్మన్ పీఠంలో పాలకవర్గ సభ్యులు ఆమోదంతో ముందుకు సాగాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ విషయంలో ప్రజా అభిష్టం మేరకు వైసీపీ కౌన్సిలరు పని చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు వెలమల మన్మధరావు, కౌన్సిలర్లు దుప్పాడ పాపినాయుడు, కౌన్సిలర్లు ప్రతినిధి తూమల లక్ష్మణరావు,కోడెం విజయకుమార్, భాసూరు కాంతారావు కడగల రమణ, తుమ్మగుంట శంకరరావులు తదితరులున్నారు.

## తోటపల్లి ఆలయ అభివృద్ధికి భూరి విరాళం



**గరుగుబిల్లి,ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** గరుగుబిల్లి మండలం తోట పల్లి గ్రామంలో పవిత్ర నాగావళి నదీ తీరమున వెలసిన తోటపల్లి శ్రీవెంక టేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామానికి చెందిన అక్కేన తిరుపతి రావు తన తల్లిదండ్రులు అక్కేన కృష్ణ, సింహాచలమమ్మ దంపతుల పేరున సోమవారం లక్షా ఒక వెయ్యి ఒక వంద 16 రూపాయలను విరాళ ముగా ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఉత్తరాంధ్రలో తిరుపతి గా పేరుగాంచిన తోటపల్లి శ్రీవేంకటే శ్వర స్వామి ఆలయ అభివృద్ధి నిమి త్తం అడ్డాపుశీల గ్రామానికి చెందిన అక్కేన తిరుపతిరావు తన తల్లి తండ్రులు అక్కేన కృష్ణ,సింహాచల మమ్మ పేరున తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీకి భూరి విరాళం ఒక లక్ష ఒక వేయి ఒక వంద పదహారు రూపాయలు విరాళంగా అందజేయ దం జరిగిందని టి టి డి ఎస్ టి ఎగ్జి క్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారి నాయుడు తెలిపారు. అక్కేన తిరు పతిరావు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నా రు. పేద విద్యార్థుల చదువులకు సహాయం చేయడం,దేవాలయాలకు విరాళములు,అన్నదానం చేయడం తిరుపతిరావుకు చిన్నతనం నుండి అలవాటు. తోటపల్లి ఆలయ అభి వృద్ధి సేవా ట్రస్టుకి విరాళం ఇచ్చి నం దుకు టి టి డి ఎస్ టి ఎగ్జి క్యూటివ్ ట్రస్టీ డాక్టర్ డొల్లు పారినాయుడు, అన్నదానం కమిటీ మెంబర్ మార్కొం డ పకీరునాయుడు,తామాడ పకీరు నాయుడు, మార్కొండ వాసుదేవ రావు, తదితరులు దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**గరుగుబిల్లి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** గ్రంథాలయ సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని మండల కేంద్రం శాఖ గ్రంథాలయం నిర్వా హకులు నల్ల మధుసూదనరావు అన్నారు. రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్త ర్వులు మేరకు, ఉమ్మడి విజయ నగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి శిక్షణ శిబిరమును ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిర మును గ్రంథాలయంలో నిర్వహిం చడం జరుగుతుందని వెల్లడించా రు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యా ర్థులకు కథలు వినుట, పుస్తక పఠనం,పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంథా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు. ఈకార్యక్రమంలో కందుల అనంతరావు,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీమద్భాగవత పారాయణం



**గరుగుబిల్లి,ఏప్రిల్ 28,మేజర్ న్యూస్:** శ్రీమద్భాగవత సప్తాహ కార్యక్రమం మరియు గాయత్రి నవకుండి మహా యజ్ఞం కార్యక్రమాలు ఎస్ ఎస్ ఎం నగర్ తూర్పు వీధి సమీపంలోని దుర్గా నిలయం చక్కా కృష్ణమూర్తి, దుర్గాభవాని దంపతుల స్వగృహం లో సోమవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈమేరకు శ్రీమగ్భాగవత కార్యక్రమముతో పాటు గాయత్రి నవకుండి మహా యజ్ఞం కార్యక్రమం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు కంచుమోజు రామ్మోహనరావు ఆధ్వర్యంలో, బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసుశర్మ యాజి సంపూర్ణ పర్యవేక్షణలో జరుగుతోంది. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు. మహా భాగవతంను వారం రోజులు భాగవతోత్తములు పారాయణం చేయనున్నారు. ఈసందర్భంగా ప్రముఖ భగవద్గీత ఉపాసకులు మరియు భాగవతోత్తములు కంచుమోజు రామ్మోహనరావు ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ 84 లక్షల జీవరాశులకు సుఖ శాంతి కలగాలని కోరుతూ శ్రీమహాభాగవత పారా యణంతో పాటు, గాయత్రి నవకుండి మహాయజ్ఞమును నిర్వహిస్తున్నా మని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగవతోత్తములు ఏగేటి శంకర్రావు, చందక సింహాచలంనాయుడు,తది తరులు పాల్గొన్నారు.

## పాలకొండ మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఆకుల మల్లేశ్వరి



**పాలకొండ,ఏప్రిల్ 28,మేజర్ న్యూస్:** పాలకొండ నగర పంచాయితీ చైర్ పర్సన్ గా ఆకుల మల్లేశ్వరి ఎన్నికయ్యారు. గత ఎన్నికలలో వైసీపీ అభ్యర్థి గా రెండవ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిది. అనంతరం తెలుగుదేశం పార్టీ లో చేరారు. జాయింట్ కలెక్టర్ శోభిక ఎన్నికల అధికారి గా వ్యవరించారు. చైర్ పర్సన్ గా ఎన్నికైన ఆకుల మల్లేశ్వరి కి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ , జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసినారు.

## విద్యార్థుల్ని అభినందించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, ఏప్రిల్ 28,మేజర్ న్యూస్:** సోమవారం లక్కవరపుకోట మండలంలోని రంగాపురం గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ విద్యార్థులు ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చగా ఆ విద్యార్థులను ఎస్.కోట శాసన సభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి సోమవారం ఆమె స్వగృహానికి ఆహ్వానించి అభినందించారు అలాగే .లక్కవరపుకోట మండలం కొట్యాడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని 592 మార్కులతో జిల్లాలలో 2వ స్థానం మరియు నియోజకవర్గ స్థాయిలో 1వ స్థానం సాధించిన సందర్భంగా పి.భాగ్యశ్రీకి ప్రత్యేకముగా అభినందించారు ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలని ఇప్పుడు మంచి మార్కులు పొందిన విద్యార్థినీలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవడం ఖాయంగా ఆమె ఆశా భావం వ్యక్తం చేసారు విద్యార్థుల్ని ఇలా ప్రోత్సహించిన ఉపాధ్యాయుల్ని కూడా ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో జ్యోతిబాపులే పాఠశాల ల ప్రిన్సిపల్ యూ విజయ కుమార్ పాత్రో కొటాడ్స్ ఎచ్ ఎం పద్మావతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ తప్పనిసరి

- తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు



మునగపాక, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్

మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రేషన్ డీలర్లతో తాసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో రేషన్ కార్డు లబ్ధిదారులందరూ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు న కు సడలింపు ఉన్నదని, రేషన్ డీలర్లు రేషన్ ఇచ్చేటప్పుడు ఎవరెవరివి నమోదు కాలేదు, మిషన్లో ఏ వివరం చూపిస్తుందో అది నమోదు చేసి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు, అలాగే జూన్ 30 వరకు ఈ కేవైసీ చేసుకోవడానికి సమయం పెంచినట్లు తెలిపారు మండలం మొత్తం మీద 4527 ఈ కేవైసీ నమోదు కాలేదు, అందులో 1400 మాత్రమే అయ్యాయని, సివిల్ సప్లై రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వరి తెలిపారు, ఈ సమావేశంలో డిటి వి శేషుబాబు, మండల రేషన్ డీలర్లు, ఎం డి యు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



టెక్కలి ఏప్రిల్ 29, మేజర్ న్యూస్

శాఖా గ్రంథాలయం వేసవి శిక్షణ శిబిరం ను సోమవారం డిగ్రీ కళాశాల విశ్రాంతి గ్రంథ పాలకులు గున్న ప్రసాదరావు మరియు విశ్రాంతి గ్రంథ పాలకులు తమిరి వైకుంఠ రావు చే వేసవి శిక్షణ శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమం కు గ్రంథాలయ అధికారిని బి. రూపవతి విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.( 25 మంది పిల్లలు హాజరయ్యారు)

## ఐతమ్ అధ్యాపకునకు డాక్టరేట్



టెక్కలి ఏప్రిల్ 29, మేజర్ న్యూస్

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిఎస్అండాచ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న నక్కా లక్ష్మీ శ్రీకాంత్కు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, శ్రీకాకుళం పిహెచ్ఎ పట్టాను మంజూరు చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. "సోలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాక్టీసెస్ – ఎ స్టడీ ఆఫ్ మున్సిపల్ కార్పొరేషన్స్ ఇన్ నార్త్ కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్' అనే అంశంపై ప్రొఫెసర్ గుంట తులశీరావు మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు ఈ పిహెచ్ పట్టాను అంబేద్కర్ యూని వర్సిటీ జారీ చేసిందన్నారు. ఐతమ్ అధ్యాపకులు డాక్టర్ నక్కా లక్ష్మీ శ్రీకాకంత్ పిహెచ్ పట్టాను సాధించడంపై కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, డీన్ ఆరెన్డీ డాక్టర్ డి.శ్రీరాములు, హెచి డిలు డాక్టర్ ఎం.వి.రత్నమణి, డాక్టర్ ఎం.రమణయ్య, డాక్టర్ బి.శివకుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు..

# సర్కారు భూముల్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు

### ఎమ్మెల్యే మత్స్యలింగం హెచ్చరిక



అరకులోయ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:

తమ నియోజకవర్గం పరిధి లోని ప్రభుత్వ భూములను ఆక్ర మిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం హెచ్చ రించా రు. అనంతగిరి మండలం, బీం పోలు పంచాయతీలో ఆక్రమణకు గురైన స్థలాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి, వైయస్సార్సీపి మండలశాఖ అధ్యక్షు డు కొర్రా. సూర్యనా రాయణతో కలిసి ఎమ్మెల్యే సోమ వారం పరిశీ లించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ సర్కారు ఆధీనంలోని భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలకు బా ధ్యులు కాక తప్పద న్నారు. నియో జకవర్గం పరిధిలోని అనంతగిరి, అరకు లోయ, డుంబ్రిగుడ, హుకుం పేట, పెద బయలు, ముంచంగిపుట్టు మండలాల్లో గల బంజరు భూములు, గెడ్డ పోరంబోకు భూ ములు, గ్రామ కంఠం భూములు దురాక్రమణ కు గురైనట్టు తెలు స్తోందని ఆయన చెప్పారు. ఈ మేం ˜కు సంబంధిత ప్రభుత్వ ఉన్నతా ధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూ ఆక్రమణాలను ఆపాల ని ఆయ న కోరారు. ప్రభుత్వ భూముల్లో కొం తమంది పక్కా భవనాలు నిర్మిసు _న్నారని, ఇటువంటి నిర్మాణాలపై తమకు ఫిర్యాదులం దుతున్నాయని ఆయన చెప్పారు. ఈ తరహా అక్రమ కట్టడాలపై గిరిజనులు ఆగ్రహించక ముందే అధికారులు అప్రమత్తమై పక్కా భవన నిర్మాణాలు నిలుపుదల చేయా లని, గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, పెసా చట్టాన్ని పూర్తిస్థా యిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చనున్నట్టు ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం తెలిపారు

## గ్రంథాలయాలు విజ్ఞాన భండాగారాలు..



జలుమూరు ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రంథాలయంలయందు విద్యార్థులుకు, గ్రంథాలయ నిత్యపాఠుకులుకు ఉపయోగకరంగా వి లవ్ రీడింగ్ లో భాగంగా వేసవి విజ్ఞాన తరగతులు (28-4-2025 నుండి 6-6-2025 వరకు) జలుమూరు మండల కేంద్రంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో ఇరువురు మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాద్ రావు ముఖ్య అతిథిలుగా హాజరై కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు పెద్దలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ విజ్ఞాన వివేకాలను సంపాదించుకోవాలని సూచించారు. స్థానిక సిఆర్ఎంటి వైకుంఠరావు మాట్లాడుతూ ఈ వేసవిలో పిల్లలు మరియు పెద్దలు గ్రంథాలయంకు ప్రతీ రోజు విచ్చేసి జ్ఞాన సముపార్జన ఆర్జించవల్సినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక విశ్రాంతి ఉపాధ్యాయులు కోలా తిరుపతిరావు గ్రంథాలయ నిత్య పాఠుకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి.

పలాస,ఏప్రిల్ 28,మేజర్ న్యూస్.



ప్రజలు ఎదుర్కొం టున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరిం చేందుకే రాష్ట్ర ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన. రామారావు కోరారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రాగునీటి కొరకు,జనన మరణ సర్టిఫికెట్లు కొరకు,వితంతు పెన్షన్లు మరియు ఆస్తి పన్ను పేరు మార్పు కొరకు పలు సమస్యలపై మొత్తం 10 దరఖాస్తులు రాగా అందులో జనన మరణ సర్టిఫికెట్ల కొరకు 6, వితంతు పెన్షన్ కొరకు -1, త్రాగునీటి సరఫరా కొరకు-2, ఆస్తి పన్ను పేరు మార్పు కొరకు - 1 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ రామారావు తెలియజేసారు. మరియు ఈ పురపాలక సంఘంలో మంచినీటి సమస్య ఎక్కడైనా ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చునని కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

## గ్రంథాలయములో వేసవి శిక్షణ తరగతులు



మెలియాపుట్టి.. ఏప్రిల్ 2 8. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి శాఖా గ్రంథాలయంలో సోమవారం నుండి నుండి వచ్చేనెల ఆరో తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని గ్రంథాలయ అధికారి అనురాధ తెలిపారు. వేసవి శిక్షణ తరగతులలో రోజు వారి కార్యక్రమంలో కథలు చెప్ప డం, దినపత్రికలు చదివించడం, డ్రాయింగ్, క్రాఫ్ట్, మరియు స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి వచ్చి ఈ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## వరి పంటలను పరిశీలించిన ఢిల్లీ బృందం



కశింకోట,ఏప్రిల్ 28, మేజర్ న్యూస్బీ

మండలంలోని జోగారావుపేట గ్రామంలో సోమవారం వరి పంటలపై పరిశోధన చేయడానికి సస్టైనబుల్ అండ్ ఎఫార్డ్బిల్ వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్ మరియు టీం సభ్యులు వరి,ఇతర పంటలను పరిశీలించారు. వరి పంట నుండి వచ్చిన వ్యర్థాలతో అందరం తయారు చేయవచ్చని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం. స్వప్న పాల్గొన్నారు.

# 3వ జోన్‌లో మే8న బహిరంగ వేలం



విశాఖపట్నం, ఏప్రిల్ 28: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ పరిధిలోని పలు దుకాణాలకు మే 08 ఉదయం 11 గంటలకు 3వ జోన్ (ఆశీలమెట్ట) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారుమహా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు 2025 - 26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఖాళీగా ఉన్న దుకాణాలకు మే 08 న ఉదయం 11 గంటలకు 3వ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించ బడుతుందని, కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని,వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరాల కొరకు జోన్-3 ఆశీలమెట్ట కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## రాంకో సిమెంట్ కంపెనీ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**కశింకోట,ఏప్రిల్ 28,మేజర్ న్యూస్**

మండలంలోని తాళ్లపాలెంలో గల రాంకో సిమెంట్ కంపెనీ ఆక్రమణలపై గొబ్బూరు కు చెందిన బుద్ద వెంకటరమణ అనే వ్యక్తి సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.ఈ సిమెంట్ కంపెనీ వారు కంపెనీకి ఆనుకొని ఉన్న కిత్తయ్య చెరువు,గొరమ్మ చెరువు, మామిడి వాక గడ్డ కాలువలను ఆక్రమించుకొని, వంతెనలు,సర్వీస్ రోడ్లు నిర్మించుకొని రాంకో సిమెంట్ కంపెనీ వారు అనుభవిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయమై కసంకోట రెవెన్యూ అధికారులు వారికి పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన రెవెన్యూ వారు పట్టించుకోలేదని ఆరోపించారు.ఫిర్యాదు చేయగా చేయగా ప్రియమైన అధికారులు ఒకసారి సర్వే చేశారని కానీ సర్వే రిపోర్టు మాత్రం రెవెన్యూ అధికారులు ఇప్పటికీ ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాంకో సిమెంట్ వారు ఆక్రమించుకున్న చెరువుల ద్వారా ఆయకట్ట భూములకు నీరు వెళ్లలేదని, దీని ద్వారా రైతులకు నష్టం కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.పైగా రాంకో సిమెంట్ ద్వారా కాలుష్యం వచ్చి పంటలపై ప్రభావం చూపుతుందని,పంటలు పంటలను లేదని ఫిర్యాదుదారుడు బుద్ద వెంకటరమణ ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రాంకో సిమెంట్ వారు ఆక్రమించిన వాటిని తిరిగి ప్రభుత్వంకు అప్పగించాలని జిల్లా కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## 200 రోజులు పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్




కోటబొమ్మాళి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు స్ఫూర్తితో మండల కేంద్రం కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 200లు రోజులుగా పేదలకు, బాటసారులకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. అన్నక్యాంటీను పున ప్రారంభించి సోమవారంకు 200 రోజులు పూర్తిచేసుకుంది. తెలుగుదేశం ప్రభుత్వంలో పేదవారి ఆకలి తీర్చడానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఐదు రూపాయలకే పేదవానికి అన్నం అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నక్యాంటీను నిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న అన్నక్యాంటీన్ నిర్వాహణ ప్రతినిధి లాడి శ్రీనివాస్‌కు, ధర్మాన నాగరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిర్మాణాలను త్వరతగతిన పూర్తి చేయాలి




విశాఖపట్నం, ఏప్రిల్ 28 మేజర్‌న్యూస్: సోమవారం వి ఎం ఆర్ డి ఎ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సాంకేతిక విభాగపు సమీక్షా సమావేశంలో చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ జోన్ల వారీగా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భీమిలపల్లి, ఎండాడలో సంస్థ నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ల పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వెంకోజీ పాలెంలో పునః నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను కూడా పూర్తి చేసి రాబోయే పెళ్ళిళ్ళ సీజన్ దృష్టిలో పెట్టుకొని అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతలో ఎట్టిపరిస్థితుల్లో రాజీ పడవద్దని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు

### చిట్టివలస జూట్ మిల్ కార్మికుల పెండింగ్ బకాయి సమస్యలపై

# స్థానిక ఎమ్మెల్యేగంటాశ్రీనివాసరావు స్పం దించాలి



భీమునిపట్నం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : చిట్టి వలస జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ భీమిలి నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీ గంటా శ్రీనివాస రావు చిట్టివలస జూట్ మిల్ కార్మికుల సమస్యలపై వెంటనే స్పందించి చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం వారిని రప్పించి, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు కార్మికులు విజ్ఞప్తిచేస్తున్నారు. సుమారుగా 2 సంవత్సరాలనుండి కార్మికులకు రావలసిన బాకాయలు గాని, కార్మికులకు పీఎఫ్ బకాయిలు గాని తదితర కార్మిక సమస్యలుపరిష్కారం కావడం లేదని చాలాబాధాకరంగా ఉంది, కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుగారు అర్థం చేసుకొని, సంబంధిత పిఎఫ్ అధికారులను, జె. సి. ఎల్. అధికారులను వెంటనే పిలిపించి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు సమ క్షంలో మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికులుకు బకాయిలను వెంటనే ఇప్పిస్తారని కోరుతున్నా%%. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ ఏం. ఆదినా రాయణ,జి. రాము,టి. కూర్మారావ్,బి. రామారావు,వై.అప్పల రెడ్డి, ఏఐటీయూసీజనరల్ సెక్రటరీ కొండపు ఈశ్వర రావు, ఉపాధ్యక్షుడు సి. హెచ్. అప్పల సూరి, కె. రాంబాబు,ఎం. అప్పలరాజు, టి.ఎన్.టి.యు.సి.జనరల్ సెక్రటరీ ఎస్.అచ్చారావు, కోశాధికారి ఏం. దేవుళ్ళు,ఎన్. రామారావు తదితరనాయకులు పాల్గొన్నారు

### ఓ ఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది పాసయిన

# 56 మంది విద్యార్థులు కు ఆత్మీయ సత్కారం



ఆనందపురం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం బోయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి-2025 పరీక్షా ఫలితాలు లో పాసయిన విద్యార్థులు కు,వారియొక్క తల్లితండ్రులకు ఓ ఎస్ జీ ఫౌండేషన్, బోయపాలెం ఎస్ఎంసి చైర్మన్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివదశాయి,బోయపాలెం ఎస్ ఎంసి చైర్మన్ చల్లా రామిరెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. 72 మంది పరీక్షలు రాయగా 56 మంది పాసయ్యారని చెప్పారు. వీరిలో డి ఈశ్వరమ్మ 600 కి 552 మార్కులు సాధించిందని, అదేవిధంగా ద్వై ప్రవళిక 557 ,ఎం యమున 553, ఎస్.కావ్య 545, ఎం రజిని 544 మార్కులు తెచ్చుకున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసుపోనివిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు తెచ్చుకున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని,అదే ప్రభుత్వ పాఠశాలల్లో అలాంటి ఒత్తిడి లేని చదువులు ఉంటాయని, ప్రతీ తల్లితండ్రులు ఆలోచించి తమ పిల్లలను ఒత్తిడి లేని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.అనంతరం విద్యార్థులకు ,ఉపాధ్యాయులుకు సర్టిఫికెట్ లు ,షీల్డ్ లు ఇచ్చి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ జి ఫౌండేషన్ సభ్యులు,స్కూల్ సిబ్బంది రామిరెడ్డి,శ్రీకాంత్,శివ ,ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సన్ స్కూల్ నగదు బహుమతులు.

భీమునిపట్నం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : ఇటీవల విడుదలైన ఎస్.ఎస్. సి 2025 ఫలితాలలో విజయభేరి మ్రోగించిన సన్ స్కూల్ విద్యార్థులకు ఇంతటి ఘన విజయానికి సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందికి సన్ స్కూల్ కరస్పాండెంట్ క్షేత్రపల్లి శ్రీనివాస్ అభినందిస్తూ, 596 మార్కులతో భీమిలి నియోజకవర్గం లోనే నెంబర్ 1 స్థానాన్ని, అదేవిధంగా రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించిన పి.మానస అనే విద్యార్థినికి 50,000 రూపాయలను, 590 నుండి 594 మార్కులు సాధించిన 9మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 20,000 రూపాయలు చొప్పున,585 నుండి 593 మార్కులు సాధించిన 16 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 10,000 రూపాయలు చొప్పున ఉపాధ్యాయులకు 1,16,000 రూపాయలను వెరసి మొత్తం 5,06,500 నగదును బహుమతిగా ప్రకటిస్తూ, త్వరలోనే ఈ మొత్తాన్ని అందజేస్తామని తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



ఆనందపురం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలోని 33/11 శొంత్యం సబ్ స్టేషన్ ,11కెవి జి.ఎస్. అగ్రహారం ఫీడర్ మరియు పరదేశి పాలెం సబ్ స్టేషన్ పరిధిలో పాలెం ఫీడర్మెయిం టెనెన్స్ కొరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈకారణంగా మా మిడిలోవ ఎన్.జి.ఆర్. పురం జి.ఎస్. అగ్రహారం సత్తా రు జంక్షన్ గండిగుండం రామవరం బోయపాలెం విలేజ్. కళ్ళివాని పాలెం. గంభీరం. గంభీరం బి సి కాలనీ. యాతపేట. జె న ర్ యు మ కోల నీ తదితర ప్రాంతాలకు కు గృహ వినియోగదారులకు పారిశ్రామికా వినియో గదారుల లుకు విద్యుత్ అంతరాయము కలుగుతుందని ఏయ్ అప్పలనాయుడు తెలిపారు.

# అంతరాబలో రేగటి ఉచిత వైద్య శిబిరం

**- పేదల కష్టంలో తాను సైతం అంటోన్న షణ్ముఖరావు**

**- 30 ఏళ్లుగా పేద సాదలకు ఉచిత వైద్య సేవ**




పాతపట్నం మేజర్ న్యూస్:ఏప్రిల్ 28:

పాతపట్నం : మండలంలోని అంతరాబ గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు సీనియర్ నాయకులు రేగేటి షణ్ముఖరావు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ జి.సదాశివ రోగులకు వైద్య పరీక్షలు చేశారు .సుమారు 120 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా పలువురు రోగులు , అనారోగ్యం బారిన పడ్డ వృద్ధులు మాట్లాడుతూ, మండలంలో చాలా కాలం నుంచి డాక్టర్ రేగేటి షణ్ముఖరావు చేస్తున్న వైద్య సేవను కొనియాడారు. ఆస్ప త్రికి వెళ్లేందుకు చార్జీలకు కూడా ఇబ్బంది పడే మాలాంటి వారికి షణ్ముఖరావు చేస్తున్న వైద్య సేవ ఎంతగానో ఉపయో గపడు తుందని ఆనందం వ్యక్తం చేశారు . బిపి ,షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధు లకు ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు బలహీనంగా ఉన్న రోగులకు , వృద్ధులకు ప్రోటీన్ పౌడర్ డబ్బాలు ,మల్టీ విటమిన్ మాత్రలు అందజేశారు . ప్రస్తుతం తీవ్రమైన ఎండలు ఉన్న నేపథ్యంలో అంత రాబలో డాక్టర్ రేగేటి షణ్ముఖరావు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ప్రాముఖ్యతను సంతరించుకుంది . ఈ సందర్భంగా రేగేటి షణ్ముఖరావు మాట్లాడుతూ, ఇకపై ప్రతి రెండు వారాలకు పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు . ఈ కార్యక్రమంలో సిపాన విక్రం (సోషల్ మీడియా) , సింగుపురం మురళి , ఎడ్ల గోవిందరావు , శివాజీ రెడ్డి, ప్రకాష్ , పొట్నూరు భాస్కరరావు , దారపు రమేష్ , మంగి రామారావు, తదితరులు పాల్గొన్నారు .

# దాహం పెరిగింది... ధార తగ్గింది..



నరసన్నపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్: పెరుగుతున్న వేసవి తీవ్రత దృష్ట్యా త్రాగునీటి సమస్య తీవ్రతరమవుతుంది. గ్రామపంచాయతీ ద్వారా సరఫరా చేసే త్రాగునీటి ధారా, సమయము రెండూ తగ్గాయి. గతంలో రెండు పూటలా త్రాగునీరు ఎక్కువ సమయం, అధిక ధారతో సుమారు 40 నుంచి 50 నిమిషాల వరకు సరఫరా చేసేవారు. కానీ గత కొద్దిరోజులుగా నరసన్నపేట పట్టణంలో త్రాగునీటి సరఫరాలో సమస్య తలెత్తుతుందని కనీసము 30 నిమిషాలు కూడా త్రాగునీటి సరఫరా జరగడం లేదని స్థానిక పట్టణవాసులు వాపోతున్నారు. గాంధీనగర్ నాలుగో వీధిలో గత నెల రోజుల నుండి చిన్నపాటి ధారతో త్రాగునీరు సరఫరా అవుతుంది. సమస్యపై మేజర్ పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వందల ఏళ్ల నాటి సమస్యకు చరమగీతం..

**- సర్పంచ్ పంగ బావాజీ నాయుడు ఔదార్యంతో కొలిక్కి**

**- కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు.**



నరసన్నపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ గ్రామానికి గత రెండు వందల ఏళు ్లగా స్మశాన రహదారి లేక అనేక ఇబ్బందులు పడ్డారు. ఎవరైనా చనిపోతే పొలం గట్ల వెంబడి మృతదేహాన్ని మోసుకుంటూ వెళ్లేవారు. తమ గ్రామస్మశాన రహదారి సమస్యను పరిష్కరించాలంటూ పలుమార్లు అధికారులకు రాజకీయ నాయకులకు వినతి పత్రాలు అందించి అలసిపోయారు. ఎన్నికల ప్రతీసారి ఈ రహదారి నిర్మాణ హామీని అన్ని రాజకీయ పక్షాల నాయకులు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారే తప్ప, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టలేదు. సమస్య పరిష్కారము కాలేదు. స్పందించిన ఆ గ్రామ సర్పంచ్ తన సొంత సొమ్ము వెచ్చించి రహదారి నిర్మాణానికి నడుము బిగించారు. వివరాల్లోకి వెళితే కరగాం పంచాయతీ పెద్ద కరగాం గ్రామ సమస్య ఇది. ఈ సమస్యపై తనదైన శైలిలో పరిష్కార మార్గం చూపించిన ఆ సర్పంచ్ పంగ బావాజీ నాయుడు. గ్రామస్తుల ఇబ్బందిని తన ఇబ్బందిగా భావించి స్మశాన రహదారి నిర్మాణానికి అవసరమైన పది అడుగుల వెడల్పు సుమారు 1000 అడుగుల పొడవు స్థలాన్ని ఇరువైపులా రైతులను ఒప్పించి, వారు కోల్పోయిన భూమికి నష్టపరిహారముగా తన సొంత డబ్బులు 7 లక్షల రూపాయలు చెల్లించి రహదారి నిర్మాణానికి అవసరమైన కార్యాచరణ చేపట్టారు. దీంతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వందల ఏళ్ల నాటి సమస్యను సర్పంచ్ ఔదార్యంతో సొంత డబ్బు చెల్లించి పరిష్కరించడం పట్ల గ్రామస్తులు సర్పంచ్ పంగ బావాజీ నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**విభిన్న ప్రతిభావంతులకు**

# సెల్ ఫోన్లు అందజేసిన కలెక్టర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మీకోసం 4వినతుల స్వీకరణ కార్యాక్రమంలో విభిన్న ప్రతిభవంతుల శాఖ ద్వారా 5 గురు బదిరులకు టచ్ ఫోన్ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పర్మన అహమ్మద్ ఖాన్, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు కవిత తదితరులు ఉన్నారు.

# ఉరుములు, మెరుపులతో వర్షం



మెలియాపుట్టి. ఏప్రిల్ 28. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి పరిసర ప్రాంతాల్లో సోమవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు వచ్చి వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. మెలియాపుట్టి కేంద్రం తో పాటు పరిసర గ్రామాలైన చేపరా కోసమాల వసుంధర పెద్ద పద్మాపురం, జాడుపల్లి,హీరాపురం,తదితర గ్రామాల్లో వర్షం కురవడంతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. గత నాలుగు రోజుల నుండి మండలంలో భానుడి భగభగకు చిన్నారులు, వృద్ధులు, రోగులు ప్రజలు ఉక్క పోతతో అల్లాడిపోయారు. ఈ వర్షం కూరవడంతో వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

# దుకాణం ఎత్తకపోతే ధర్నా తప్పదు - రెడ్డి శాంతి.




పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 28:

మేజర్ పంచాయతీలో హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రజలు నివాస ప్రాంతంలో ఇళ్ల మధ్య మద్యం దుకాణం (వైన్ షాపు) కేటాయించడం పై స్పందించిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి . అనంతరం ఆమె సంఘటన స్థలానికి తమ నాయకులు, స్థానికులతో కలసి చేరుకొని అక్కడ నిరసన తెలియజేశారు. స్థానిక మహిళలు, నివాసస్థులు వద్ద అన్యాయంగా మద్యం దుకాణం ఏర్పాటు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రోత్సాహంతో ఇళ్ల మధ్య మద్యం(వైన్) వ్యాపారం నిర్వహిస్తున్నారని, దీనిపై తక్షణమే అధికారులు చర్యలు జరిపి మద్యం షాపును అక్కడ నుంచి ఎత్తివేయాలని, లేని పక్షంలో స్థానిక ప్రజలతో ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# రోడ్డు విస్తరణకు సహకరించేలా చేయండి - ఆర్డిఓ అయేషా



మునగపాక ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆర్డిఓ అయేషా మండలం గల వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు, రోడ్డు విస్తరణకు భూములు, రోడ్లు భవనాల శాఖ ఎంత మేరకు స్థలం ఉందో , పూర్తి వివరాలు సేకరించాలని, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సూర్యనారాయణ, మరియు సర్వేయర్లతో, వీఆర్వోలకు సూచించారు, ఈ సమావేశంలో డిటివి శేషబాబు, రీసెర్వడిటి పడాల్, వీఆర్వోలు సత్యనారాయణ, రమేష్, సురేష్, నూకసూరి, సింహాచలం, కోటి, కన్నారావు, సర్వేయర్ వెంకటేష్, పాల్గొన్నారు

## పహల్గం దుర్ఘటనపై ఆగ్రహిస్తూ
# గుడివాడలో సమావేశం



**భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :**
భీమిలి మండలం, గుడివాడ సమా వేశంలో చిల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ పహేలంలో సుమారు 28 మందిని తీవ్రవాదులు మట్టి కలిపిన వీర జవాన్లకు జేజేలు కొట్టాలని అన్నారు. మన ఉత్తరాంధ్ర 144 సైనిక క్యూ.ఆర్.టి వలన అనేక సమస్యలు ధర్మబద్దంగా పరిష్కారం చేస్తున్నా మంటె మన ఐక్యత మూలంగానే అంటూ అలానే మన సర్వీస్ సైనికుడు పోలాకి మండలం, బొద్దాం పంచాయితీ సుబేదార్ అన్నెపు సూర్య నారాయణ తమ తండ్రి చంద్రయ్యని డిల్లీ ఆర్మీ బేస్ హాస్పిటల్ లో చికిత్స చేయించిన డాక్యుమెంట్స్ సభా ముఖంగా చూపించటం జరిగిందనీ అందువలన బొద్దాం పంచాయితీ డూప్లికేట్ సర్పంచ్ మరియు డూప్లికేట్ సి.ఓ తండ్రి ఆరోగ్యం గానే ఉన్నా కావాలనే తీసుకు వెళ్ళినట్లు అన్న అబద్ధంపై నిరూపించటానికి ముందుగా అచ్చట స్థానిక శాసన సభ్యులు మరియు మంత్రి ఐన అచ్చం నాయుడు యొక్క పర్మిషన్ త్వరలో తీసుకొంటామని, ఇక కూటమి ప్రభుత్వం ప్రకటించిన సైనిక కార్పొరేషన్‌ను ఏ విధం గా రాష్ట్ర సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తీసుకు వస్తారనీ దశా నిర్దేశం చేయాలనీ, ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాకతో
# మత్స్యకారుల దశ మారింది

### ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి ఏప్రిల్ 28: మేజర్ న్యూస్:
ఎన్నికల్లో హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ. 20,000 సాయం విడుదలతో 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి పొందారని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయనతెలిపారు. ఈ మేరకు సోమవారం కోటలో బేబినాయన మాట్లాడుతూమత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగింది. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరింసముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టింది. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చాము. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నాము. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నాము. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారుచేపల ఎగుమతుల్లో ఏపీ మొట్టమొదటి స్థానం ఉన్నామని చెప్పారరాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోంది. ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయి. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందని తెలిపారు.

# డివైడర్లను మాయం చేసిన దుండగులు

### ప్రమాదాల నివారణకు ఏర్పాటుచేసిన డివైడర్లు తొలగింపు
### పోలీస్, జీవీఎంసీ కి సమాచారం లేదు
### డివైడర్ తొలగింపులో హస్తం ఎవరిది.?

**గాజువాక, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్**
పెదగంట్యాడ నుంచి స్టీల్ ప్లాంట్ కు వెళ్లే బాలా చెరువు రోడ్డు మార్గంలో సినిమా హాల్ జంక్షన్లో ఏర్పాటు చేసిన డివైడర్లను అజ్ఞాత వ్యక్తులు తమ స్వార్థాల కోసం రాత్రికి రాత్రే మాయం చేశారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని పెదగంట్యాడ న్యూ పోర్ట్ ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన డివైడర్లను జీవీఎంసీ, ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇవ్వ కుండానే డివైడర్లను తొలగించారు. ఈ డివైడర్లు తొలగింపులో ఎవరు హస్తం ఉందని పలువురు అనుమా నిస్తున్నారు. ఈ మార్గంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో న్యూ పోర్ట్ ట్రాఫిక్ పోలీసులు డివైడర్లను ఏర్పాటు చేయించారు కొంతమంది స్వార్థ పూరిత వ్యక్తులు తమ వ్యాపారాలకు డివైడర్లు అడ్డొస్తున్నాయని రాత్రికి రాత్రే మాయం చేశారని పలువురు



ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి డివైడర్లను తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని మరలా డివైడర్లను ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు , ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు

# సిసి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన



**పరవాడ, ఏప్రిల్ 28 మేజర్ న్యూస్**
గ్రామంలో ఎంపీటీసీ -2 పరిధిలో గల సినిమా హాల్ జుంక్షన్ లో సి.సి డ్రైన్ నిర్మాణం కొరకు మండల ప్రజా పరిషత్ నిధులు నుండి సుమారు 10 లక్షల రూపాయలు తో చేపడుతున్న సి . సి కాలువ నిర్మాణానికి పరవాడ ఎంపీటీసీ -2 సభ్యులు పైలా శ్రీనివాసరావు సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పుల నాయుడు మాట్లాడుతూ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీపీ పైలా వెంకట పద్మ లక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, టి.డి.పి అధికార ప్రతినిధి పైల రామ చంద్రరావు, బొద్దపు అయ్యబాబు, రెడ్డి నగేష్, బద్రి, వర్రీ హరి, రొంగలి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో పూడిక తీత
# మురుగునీరు తొలగింపు.



రావికమతం ఏప్రిల్ 28 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో డ్రైనేజీలు పూడికపోయి రోడ్డుపై నిలిచిపోయిన మురుగునీరును పారిశుధ్య సిబ్బంది తొలగించారు. సంతబయలు నుంచి హెచ్.పీ గ్యాస్ ఆఫీసు వెళ్లే రహదారి అద్వాని స్థితికి చేరుకోంది. అలాగే డ్రైనేజీలు కూడ పూడిక పోయి మురుగునీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వివిధ కాలనీవాసులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పత్రికలలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పంచాయతీ రూరల్ డెవలప్మెంట్ విస్తరణ అధికారి హెచ్. భానోజీ రావు ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ సోమవారం పారిశుధ్య సిబ్బంది తో డ్రైనేజీలు శుభ్రం చేశారు. రోడ్డుపై నిలిచిపోయిన మురుగునీరును తొలగించారు.

## నూతన మేరకు అభినందనలు తెలిపిన పైల



పరవాడ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ నూతనముగా మేయర్ గా ఎన్నికైన సందర్భంగా పీలా శ్రీనివాస్ రావు కి అభినందనలు తెలిపిన మాజీ ఎంపీపీలు పైల జగ న్నాధ రావు , మాధం శెట్టి నీల బాబు మరియు మండల టిడిపి అధ్య క్షులు వియ్యపు చిన్నా తదితరులు. ఈ కార్యక్రమం లో సాలాపు మోహన్,, వర్రి వసంత రావు లు పాల్గొన్నారు.

# డీసీసీబీ చైర్మన్‌కు గంటా అభినందన



విశాఖపట్నం, ఏప్రిల్ 28: విజయనగరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా నియమితులైన కిమిడి నాగార్జున ఆదివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ కోసం కష్టపడే వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ గుర్తింపునిస్తారని గంటా అన్నారు. ఈ సందర్భంగా నాగార్జునను శాలువా కప్పి పూల మొక్కను అందించి సన్మానించారు. చైర్మన్ గా బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.

# గొడ్డలితో యువకుడు పై దాడి

సంతబొమ్మాలి,ఏప్రిల్ 28,మేజర్ న్యూస్ :
మండలంలో నౌపడ గ్రామానికి చెందిన దుక్క సంతోష్ కుమార్ పై అదే గ్రామానికి చెందిన జీరు శంకర్ రెడ్డి గొడ్డలితో రాత్రి తలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుక్క రమేష్ స్నానం చేస్తుండగా ఆ నీరు జీరు శంకర్ రెడ్డి ఇల్లు ముందుకు వెళ్లడంతో గొడవ జరిగింది. ఇరువురి మధ్య వాగ్వివాదం జరుగుతున్న సమయంలో రమేష్ అన్న కుమారుడు సంతోష్ కుమార్ వచ్చి ఇరువురికి నచ్చజెప్పి ప్రయత్నం చేశాడు. మద్యం మత్తులో ఉన్న శంకర్ రెడ్డి తన ఇంట్లో ఉన్న గొడ్డలిని తెచ్చి సంతోష్ కుమార్ తలపై దాడి చేయగా తీవ్ర గాయమైంది.

# నూకాలమ్మ జాతరను ఘనంగా జరిపించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 28 ,మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం నూకాలమ్మ వారి జాతరను రాష్ట్ర ప్రభుత్వ పండగగా మొదటిసారిగా నిర్వహించడానికి కృషి చేసి నెలరోజుల పాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టిన మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. అమ్మవారి జాతర సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, కూటమి నాయకులు ,ప్రతినిధులతో ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు సమావేశమై తన అనుచరుల ద్వారా కొణతాల పండగ విజయానికి కారకులయ్యారు. నూకాలమ్మవారి దేవస్థానానికి కమిటీ ఏర్పాటుతోపాటు నిరంతరం అమ్మవారి సేవలో

### కూటమి నాయకులను సమన్వయం చేసుకుంటూ పండగ సంబరాల నిర్వహణచేసిన కొణతాలపై ప్రశంసలు



కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయానికి వచ్చిన అతిథులు, భక్తులకు సౌకర్యాలు అందించే విధంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఎంతగానో శ్రమించారు. నెలరోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుతో పాటు అనేక కార్యక్రమాల నిర్వహణలో ప్రత్యేక కమిటీ ద్వారా నూకాలమ్మ పండుగ రాష్ట్ర పండుగ గా ఎంతో గుర్తింపు తెచ్చేందుకు చేసిన పనులను ప్రజలు అభినందిస్తు న్నారు. మరోవైపు దేశ విదేశాలలో అనకాపల్లి నూకాలమ్మ అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహిం చేందుకు ఎమ్మెల్యే కొణతాల పడిన కష్టానికి గుర్తింపు లభించింది. నూకాలమ్మ వారి నెలరోజుల పాటు పండగను ఘనంగా నిర్వహించిన కొణతాల అమ్మవారి ఆలయం కూడా తొందరలోనే భారీ ఎత్తున ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు. అమ్మవారి పండుగను సక్రమంగా నిర్వహిం చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కొణతాల తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్సవ కమిటీతోపాటు అమ్మ వారు ఆలయంలో భక్తులకు సేవలు ,సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, విశిష్ట అతిథుల రాకను ఉద్దేశించి ఏర్పాటుచేసిన కమిటీ సభ్యుల ఎంపిక వంటి విషయాలు ఎమ్మెల్యే కొణతాల చేసిన వి ముందుచూపుపై రాబోయే రోజుల్లో కూడా అమ్మవారి పండగ ఉత్సవాలు నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి పండగ నిర్వహణను కొణతాల తన భుజాలపై వేసుకుని అధి కారులతోనూ అనధికారులతోనూ , కుటమి నాయకులతోనూ సమన్వయం ఏర్పరచుకుని చేసిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు అంటున్నారు.

## అసిస్టెంట్ కలెక్టర్‌గా

# దొనక పృథ్వీ రాజ్ కుమార్



శ్రీకాకుళం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:

జిల్లాకు శిక్షణలో ఉన్న కొత్త అసిస్టెంట్ కలెక్టర్‌గా దొనక పృథ్వీ రాజ్ కుమార్ ఐఏఎస్ నియమితులయ్యారు. సోమవారం ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. 2025 ఏప్రిల్ 28 నుంచి 2026 ఏప్రిల్ 24 వరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. 2002లో జన్మించిన పృథ్వీ రాజ్ కుమార్ వయస్సు 23 సంవత్సరాలు. 2024 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. మన్యం జిల్లా పార్వతీపురంకు చెందిన ఆయన తండ్రి విజయకుమార్ మండల విద్యాధికారి (ఎంఈఓ)గా, తల్లి వెంకటరత్నం గృహిణిగా ఉన్నారు. సోదరి పూజిత ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.పృథ్వీ రాజ్ కుమార్ ప్రాథమిక విద్య నుంచి పదవ తరగతి వరకు పార్వతీపురంలోనే అభ్యసించారు. ఇంటర్మీడియట్ విద్యను నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జియాలజీ సబ్జెక్టులతో డిగ్రీ పట్టా అందుకున్నారు. అనంతరం ఇగ్నో యూనివర్సిటీ, ఢిల్లీ ద్వారా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ సాధించారు. విద్యాభ్యాస దశ నుంచే పౌర సేవలపై ఆసక్తి పెంచుకున్న ఆయన, అదే లక్ష్యంగా ముందుకుసాగి సివిల్ సర్వీసెస్‌లో విజయ సాధించారు.ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో పరిపాలనా వ్యవహారాల్లో అనుభవం సేకరించేందుకు శిక్షణ పొందుతున్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ సేవలందించడమే తన లక్ష్యమని పృథ్వీ రాజ్ కుమార్ తెలిపారు

## నల్ల రాయి క్వారీ, క్రషర్లును

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

### వివిధ శాఖలతో త్వరలో జాయింట్ ఇన్స్పెక్షన్.



అనకాపల్లి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం అనకాపల్లి మండలం, మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నల్ల రాయి క్వారీ, స్టోన్ క్రషర్ యూనిట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ క్వారీ, స్టోన్ క్రషర్ యూనిట్లలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి క్వారీ, క్రషర్ యూనిట్ వద్ద హెచ్చరిక బోర్డులు (సేఫ్టీ బోర్డులు) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతీ క్వారీ, స్టోన్ క్రషర్ యూనిట్ల దగ్గర అక్కడకి వెళ్లగానే అది ఎవరిదో అందరికీ తెలిసేలా, సరిహద్దులు నిర్ణయిస్తూ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మైన్స్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో జాయింట్ గా ఇన్స్పెక్షన్ చేసి నియమ నిబంధనలు పాటించని వారి మీద, భద్రత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన యూనిట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం అనివార్యమని ఎస్పీ ఈ సందర్భంగా చెప్పారు.

## వైయస్సార్సీపి సెంట్రల్ ఆఫీస్, తాడేపల్లి (విజయవాడ)లో జిల్లా అధికార ప్రతినిధుల శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న విజయనగరం జిల్లా అధికార ప్రతినిధి బొద్దల



బొబ్బిలి, ఏప్రిల్ 28: మేజర్ న్యూస్:

తాడేపల్లి వైఎస్సార్ సీపీ సెంట్రల్ హాలులో సోమవారం జరిగిన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా అధికార ప్రతినిధి బొద్దల సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొద్దల సత్యనారాయణ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజలను మోసం చేసిన తీరు గురించి సుదీర్ఘంగా వివరించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.అలాగే, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించే చర్యలను సహించబోమని తెలిపారు.ప్రస్తుతం ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే రానున్న రోజుల్లో జగనన్న 2.0 పరిపాలనను ప్రజలకు అందించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తలు మరింత చురుకుగా పనిచేసి ప్రజల్లో నమ్మకం పెంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధులు, జిల్లా అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం జాతీయ గీతంతో ప్రారంభమై, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు

# తక్షణ పరిష్కారం కల్పించండి:

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: ప్రజల ఫిర్యాదులు ఆలస్యం కాకుండా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ప్రజల నుంచి వచ్చిన 165 ఫిర్యాదులను స్వీకరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని నిర్ణీత గడువులోపే పరిష్కరించాలి. ఆలస్యం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో కొన్ని శాఖలు వెనుకబడి ఉన్నాయని గుర్తించి, ఇకపై ప్రతీ సమస్యపై వేగంగా స్పందించాల్సిందిగా సూచించారు“ఒక సమస్యను వెంటనే పరిష్కరించకపోతే, అదే సమస్య మరింత భారీ భారం అయ్యి తిరిగి వస్తుంది. దీన్ని అధికారులు గమనించాలి,” అన్నారు కలెక్టర్. స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితిని పరిశీలించి తక్షణ నిర్ణయం తీసుకోవాలని సూచించారుపరిష్కారం సాధ్యపడని ఫిర్యాదులకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ పాలన సూపర్ స్పీడ్‌లో దూసుకుపోతోంది.ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, ఏప్రిల్ 27 :) రాష్ట్రంలో సంక్షేమ పాలన సూపర్ స్పీడ్‌లో దూసుకుపోతోంది.అని ఎమ్మెల్యే కోళ్ల అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల హామీలు ఒకొక్కటి నెరవేరుస్తూ ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటోంది అని . పింఛన్ల పెంపు నుంచి అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం వరకు



ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది అని ఇప్పుడు కొత్తగా మరో పథకానికి శ్రీకారం చుడుతోంది అదే . మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేలా ‘మత్స్యకారుల సేవలో…’ పేరుతో సాయం అందించనుంది అని ఆమె అన్నారు ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకూడదని ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20,000 ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని . ఆదివారం నాడు శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ‘మత్స్యకారుల సేవలో…’ పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని తెలిపారు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా తప్పక నెరవేరుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, సర్పంచ్ గనివాడ సన్యాసినాయుడు,గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## దేసిబట్టి ఆక్రమణ దారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ :** డోకిసిల గ్రామం వద్ద ఎదేచ్ఛగా నీరు పారే గెడ్డలను, కాలువలను కప్పేసి గిరిజనులపై పెత్తనం చింతల జగన్నాథం నాయుడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో డోకిసిల సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయం విఆర్ఓకు వినతీపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ డోకిసీల రెవెన్యూ పరిధిలో గల 107, 106/ 11 సర్వే నెంబర్లలో దేసిబట్టిని మాజీ విఆర్ఓ చింతల జగన్నాథం నాయుడు ఆక్రమించి, కాలువలను పూర్తిగా కప్పి వెయ్యడం చాలా అన్యాయమని అన్నారు. ఈ ఆక్రమణపై గతంలో జిల్లా ఉన్నత అధికారులకు తెలియపరిచిన కనీసం స్పందించకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఆక్రమణలను తొలగించడమే ప్రధాన కర్తవ్యంగా కంకణం కట్టుకున్న ఎమ్మెల్యే, అధికారులు దేసిబట్టి ఆక్రమణపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా అధికారులు విధులు నిర్వర్తించాలని కోరారు. దేసిబట్టి గెడ్డనీరు డొకిసిల నుండి దేసిబట్టి ద్వారా చింతలకోనేరు, డబ్బికోనేరు, కరణంబంద, కొత్తబంద, రెల్లిబంద, తాండేరుబంద, నర్సంబంద, దొరచెరువు, గర్నికిబంద, రొప్పిలిబంద, తామర చెరువు, ఎరకంబందల ద్వారా డోకిసీల, బుచ్చింపేట, చల్లమ వలస మీదుగా తాళ్ళబురిడి వరకు సాగునీరు అందిస్తుందని, దీనిని జగన్నాథం నాయుడు డోకిసీల వద్ద ఆక్రమించడం వలన పంట భూమికి నీరు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ ఆక్రమణపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం బాధాకరమని వాపోయారు. కావున ఇకనైనా అధికారుల స్పందించి తక్షణమే ఆక్రమణను తొలగించి కాలువను గతంలో ఉన్నట్లే త్రవ్వి రైతులకు సాగునీరు ఇవ్వాలని, ఆక్రమణ దారుణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేత నరసింహారావు, బెలుసు నాగేశ్వరరావు, బెలుసు గణపతి, చిటికిల సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మలేరియా అధికారిని హెడ్ క్వార్టర్‌లో ఉండాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ :** పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ కి ఈరోజు పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ లో భాగంగా ఆదివాసి జేఏసీ జాయింట్ సెక్రెటరీ సీతారాం దుక్క జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి నీ వై. మణి పార్వతీపురం మన్యం జిల్లా కి రప్పించాలని కోరుతూ ప్రజా ఆరోగ్య ఏ పి యం & హెచ్ ఎస్ జిల్లా మలేరియా అధికారులను సంబంధిత ఐటీడీఏకు బదిలీ చేస్తూ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలి కమిషనర్ హెల్త్ అండ్ కుటుంబ సంక్షేమ ఆంధ్రప్రదేశ్ వారు మెరుగైన సేవల సౌభాల్యం అందుబాటులో ఉండు నిమిత్తం జిల్లా మలేరియా అధికారులు హెడ్ క్వార్టర్స్ కు బదిలీ చేస్తూ సంబంధిత ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు అటాచ్మెంట్ చేస్తూ ఆయా జిల్లా మెడికల్,హెల్త్ ఆఫీసర్ అడిషనల్ డి ఎం హెచ్ ఓ ఏజెన్సీ ఏరియాలో ఉన్న అందరూ అధికారులు జిల్లా కలెక్టర్ అండ్ పిఓ రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. కానీ ఆదేశాలు ఒక సంవత్సరం పైబడి దాటి ఉన్నప్పటికీ పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారిని విజయనగరం లో ఉంటున్నారు. కాబట్టి ఈ రానున్న సీజన్ వర్షాకాలంలో గిరిజన తండలలో విపరీతంగా మలేరియా టైఫాయిడ్ కలరా మొదలుకొని సీజనల్ వ్యాధులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి వెంటనే పార్వతీపురంలో మలేరియా ఆఫీస్ ని ఏర్పాటు చేసి సంబంధిత అధికారిని వెంటనే నియమించాలి దీని కారణంగా దిగువ స్థాయి సిబ్బంది పని పరివేక్షణ గ్రామ స్థాయిలో తనిఖీ చేయమని పక్షములో కొంత సమస్యలను కుంటుపడుతుందని తెలియజేస్తున్నాము అలాగే వివిధ క్షేత్రస్థాయి పర్యటన అనివార్యము ఈ దిగువ స్థాయి సిబ్బంది చేసి లోపాకార ఇష్టం సర్వే సరిదిద్దుటకు అందుకు తగిన ఏర్పాటు చేసుకొనుటకు పిఓ కి అందుబాటులో ఉన్నట్లయితే రాబోవు సమస్యలను ఎదుర్కొనవచ్చునని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.

# ఉద్యోగాలు తొలగిస్తే ఆత్మహత్యలే

### పురుగుల మందు డబ్బాలతో విద్యుత్ ఉద్యోగుల నిరసన...

### రామలింగాపురం సబ్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి...



చీపురుపల్లి ఏప్రిల్ 28 మేజర్ న్యూస్: ఉద్యోగాల నుండి తమను తొలగిస్తే కుటుంబాలతో వీధినపడి ఆత్మహత్యలే శరణ్యం అంటూ మండలంలోని రామలింగాపురం పరిధిలోగల 33 కెవి సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్లు సోమవారం పురుగుల మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఏడాదికాలంగా జీతాలు చెల్లించకుండా సంబంధిత అధికారులు తమ బ్రతుకులతో ఆటలాడుకుంటున్నారంటూ సదరు ఉద్యోగులు ఎస్ సురేష్ కుమార్, ఆర్ సతీష్ , ఎం బాలాజీ , పి సూర్యనారాయణ తదితర షిఫ్ట్ ఆపరేటర్లు ఆందోళనకు దిగడంతో సబ్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక వైసీపీ నాయకులు ఇప్పిలి ఆనంతం, ఏపీ ఈపీడీసీఎల్ పరిధి మండలంలోని రామలింగాపురం 33 కెవి సబ్ స్టేషన్ లో విశాఖపట్నం కు చెందిన సాయి మణికంఠ అనే ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వద్ద కాంట్రాక్టు ఉద్యోగులుగా నలుగురు నియమితులయ్యారు. సదరు నలుగురు ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. గత ఏడాది కాలంగా వీరికి జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబాలతో తామెల జీవించాలి అంటూ అధికారులకు మొరపెట్టుకున్నారు. సదరు కాంట్రాక్టర్ కూడా ఫిర్యాదు చేయడంతో తన పరిధిలో ఉన్న ప్రతి సబ్ స్టేషన్ లో గల షిఫ్ట్ ఆపరేటర్లకు అందజేస్తున్న జీతాల బిల్లులతో పాటు మీకు కూడా బిల్లులు పెడుతున్నామని సమాధానం చెబుతున్నారు తప్ప జీతాలు చెల్లించడం లేదంటూ ఉద్యోగులు వాపోయారు. తమ సమస్యలపై జిల్లా కార్మిక అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ జీతాలు అందక పోవడంతో తాము దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నాయని ఉద్యోగులు వాపోయారు. అంతేకాకుండా తమకు జీతాలు చెల్లించకుండా ఈ మేరకు సంబంధిత అధికారులు ఏడి రమణ, ఏఈ సూర్య ప్రభాకర్, తదితరులు కార్మికుల వినతులను స్వీకరించి ఉన్నతాధికారులకు నివేదికను సమర్పించి చర్యలు తీసుకుంటామంటూ కార్మికులతోను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతోనూ చర్చలు జరిపారు. అనంతరం వారు వెనుతిరగడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు మద్దతుగా రామలింగాపురం, పుర్రెయవలస తదితర గ్రామాల ప్రజలు మద్దతుగా నిలిచారు

# విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున

### ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### కృతజ్ఞతలు తెలియజేసిన కిమిడి



చీపురుపల్లి ఏప్రిల్ 28 మేజర్ న్యూస్: ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. ఇందులో భాగంగా విజయనగరం జిల్లా సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ గా యువనేత, టీడీపీ జిల్లా అధ్యక్షులు చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన కిమిడి నాగార్జునను నియమించింది. దీంతో కూటమి పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. మాజీ మంత్రి కిమిడి మృణాళిని, గణపతిరావుల కుమారుడైన కిమిడి నాగార్జున ఉన్నత చదువులు చదివారు. ఎంఎస్ పూర్తి చేసి చాలా కాలం అమెరికాలో ఉద్యోగం చేశారు. ఆ ఎన్నికల్లో సీనియర్ నేతైన బొత్స సత్యనారాయణకు పోటీగా నిలవడం విశేషం. 2019లో ఓటమి చెందినా అధైర్య పడలేదు., ప్రజా పోరాటంలో ఏనాడూ వెనక్కి తగ్గలేదు, అప్పటి అధికార వైఎస్సార్ సీపీ అరాచకాలను, వైఫల్యాలను ఎండగట్టారు. ముఖ్యంగా చీపురుపల్లి నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలపై, ప్రజా సమస్యల పైన అలుపెరగని పోరాటం చేశారు. తన వాగ్దాటి, సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన అనతి కాలంలోనే మంచి యువనేతను జిల్లాకు పరిచయం చేసింది. ఈ నేపథ్యంలోనే 2020లో పార్టీ అధిష్టానం ఆయనను టీడీపీ విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించింది. జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు విధేయుడిగా, నమ్మకస్తుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. నారా లోకేష్ బృందంలో సభ్యునిగా, చురుకైన నేతగా పేరు సంపాదించారు. 2024లో జరిగిన ఎన్నికల్లో కొన్ని కారణాల రీత్యా నాగార్జునకు చీపురుపల్లి అసెంబ్లీ టికెట్ రాలేదు. అయినప్పటికీ, అధినేతపై ఉన్న నమ్మకం, పార్టీపై ఉన్న మమకారం తను నమ్మిన కార్యకర్తలకు అండగా నిలవాలన్న సదుద్దేశంతో నాగార్జున పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. తన విధేయతను ప్రతి సందర్భంలోనూ చాటుకున్నారు. ఆయన నిరీక్షణకు ఫలితమే డీసీసీబీ చైర్మన్ గా అవకాశం. విధేయతకు పట్టం కడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు నాగార్జునకు నామినేటెడ్ పదవి కేటాయించడంపై జిల్లావ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కి నాగార్జున కృతజ్ఞతలు తెలియజేశారు.

...చీపురుపల్లిలో సంబరాలు..

నాగార్జునకు పదవి రావడంపై చీపురుపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం చీపురుపల్లిలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెడ్డి లక్ష్మణరావు, రేగిడి వాసు, మీసాల కాశీ, బోర భాస్కరరావు, కోండ్రు లక్ష్మణరావు, దిండి రమేష్, పనస రవి, నారాయణరావు, నాజాన లక్ష్మణ రావు, బుంగ మహేష్, లెంక లక్ష్మణరావు, వివేక్, కనకరాజు, మల్లేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు

# నగరవనంతో పర్యావరణ పరిరక్షణ



గార, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:జిల్లాలో వనాలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడవచ్చు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు పిలుపుమేరకు ఎమ్మెల్యే శంకర్ నగరవనం ఏర్పాటుకు సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గార మండలం ఎస్‌బి మత్స్యలేశంలో అటవీ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ముందుగా విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి అటవీశాఖ అధికారులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. అనంతరం నగర వనాలపై చర్చించి అటవీ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకూర్మంబిమత్స్యలేశం ప్రాంతంలో పర్యటించారు. నగర వనాలా అభివృద్ధి ద్వారా పర్యావరణ పరిరక్షణకు వైసీపీ ప్రభుత్వ హయాంలో నగరవనాలు పూర్తి గా కల కోల్పోయిందని, వాటిని తిరిగి పునరుద్ధరించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని వివరించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా అటవీ శాఖ అధికారి, అటవీ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.